

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


ఇంటింటికీ టీడీపీ: 14.60 లక్షల ఇళ్లను సందర్శించిన నేతలు.. పర్యవేక్షిస్తున్న లోకేశ్







ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 207 | ఆదివారం 02- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028







# ఉత్తరాంధ్ర.. ఇకపై ఉత్తమ ఆంధ్ర

























- భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ
- ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం
- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ

స్పెషల్

**భోగాపురం, ప్రతినిధి నంది పత్రిక ఆగస్టు 1:** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ. 6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు.




# ఏపీ అభివృద్ధిపై మోదీ ప్రశంసలు..

## చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు



- మిత్రుడు చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోందన్న ప్రధాని మోదీ
- ప్రధాని పోస్టుకు ధన్యవాదాలు తెలుపుతూ రిప్లై ఇచ్చిన సీఎం చంద్రబాబు
- 2024 నాటికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని, ప్రధాని అండతోనే గాడిలో పెట్టామని వెల్లడి
- పోలవరం, అమరావతి, విశాఖ ఉక్కు వంటి ప్రాజెక్టులకు కేంద్రం సాయాన్ని ప్రస్తావించిన సీఎం


వివరాలు2లో

# ఉత్తరాంధ్ర వికాసంలో నూతన అధ్యాయం!

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలకబోతున్నది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే! మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమీలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. దీంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు.

తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ హయాంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైంది. గత ప్రభుత్వం ఈ ఒప్పందాలను తిరగదోడి, జీఎంఆర్ సంస్థకు కేటాయించిన 2,703 ఎకరాల్లో 500 ఎకరాలను వెనక్కి తీసుకుని విమానాశ్రయం సమగ్ర రూపురేఖలను దెబ్బతీసింది. ఐదేళ్ల కాలంలో కేవలం 26శాతం పనులే పూర్తిచేసి కాలయాపన చేసింది. కానీ, 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రోజుకు 5,000 మంది కార్మికులతో 24 గంటలూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. దీనికి తోడు ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇస్తున్న ప్రాధాన్యంతో, అనుకున్న గడువు కంటే ముందే ఈ భారీ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. జనసేన పార్టీ మొదటి నుంచీ ప్రాంతీయ అసమానతలు తొలగిపోవాలని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ వంటి ప్రాంతాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించింది. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. 40 చెక్‌ఇన్ కౌంటర్లు, 200 ప్యాసింజర్ సర్వీస్ కౌంటర్లతో పాటు ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది




ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. పటిష్ఠమైన డ్రైనేజీ వ్యవస్థతో ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. భోగాపురం కేంద్రంగా ఒక సమగ్ర 'ఏవియేషన్ ఈకోసిస్టమ్' రూపుదిద్దుకోబోతున్నది. ఎయిర్‌పోర్ట్ చుట్టుపక్కల ఏరోసిటీ, లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, వాణిజ్య సముదాయాలు ఏర్పడనున్నాయి. ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మన దేశం సాధిస్తున్న మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర సిద్ధంగా ఉందనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి చాటిచెబుతున్నది.

# బోనాలు... తెలంగాణ సంస్కృతికి ప్రతీక

పండుగలు కేవలం ఆనందాన్ని పంచే సందర్భాలు మాత్రమే కావు. అవి ఒక సమాజం చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను, జీవన విధానాన్ని తరతరాలకు అందించే సజీవ సంప్రదాయాలు. అలాంటి సంప్రదాయాల్లో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, హైదరాబాద్ నగర ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగ ఆషాఢ బోనాలు. ఇది ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు. భక్తి, సంస్కృతి, స్త్రీశక్తి, సామాజిక ఐక్యత, ప్రజల విశ్వాసం, తెలంగాణ అస్తిత్వం ఈ ఆరు విలువల సమ్మేళనం. తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన ఈ పండుగ నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సాంస్కృతిక వేడుకగా ఎదిగింది. హైదరాబాద్ ఒక విశ్వనగరం. ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ పెట్టుబడులతో పాటు తన సాంస్కృతిక మూలాలను సజీవంగా నిలబెట్టుకున్న అరుదైన నగరం హైదరాబాద్. చార్మినార్ వైభవం, గోల్కొండ చరిత్ర, భాగ్యనగర ఆత్మ ఇవన్నీ బోనాల సందర్భంగా మరింత సజీవంగా కనిపిస్తాయి. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం నుంచి లాల్‌దర్వాజ, అక్కన్న మాదన్న దేవాలయం, గోల్కొండ ఎల్లమ్మ, బల్కంపేట ఎల్లమ్మ, కట్టమైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల వరకూ ప్రతి వీధి భక్తి పారవశ్యంతో కళకళలాడుతుంది. ఇది కేవలం ఉత్సవం కాదు; హైదరాబాద్ తన మూలాలను మరువలేదని ప్రపంచానికి చెప్పే గొప్ప ప్రకటన. 1813 ప్రాంతంలో హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి విజృంభించినప్పుడు ప్రజలు అమ్మవారిని ప్రార్థించి, వ్యాధి నివారణ అనంతరం కృతజ్ఞతగా బోనం సమర్పించారనే కథనం ప్రచారంలో ఉంది. కాలక్రమేణా అది ఒక కుటుంబ ఆచారం నుంచి సమాజ ఉత్సవంగా, తదుపరి తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుగా రూపాంతరం చెందింది. 'బోనం' అంటే భోజనం. కానీ దాని వెనుక ఉన్న భావం అంతకంటే గొప్పది. తల్లి తన బిడ్డకు ప్రేమతో అన్నం పెట్టినట్లే, భక్తుడు అమ్మవారికి కృతజ్ఞతతో నైవేద్యం సమర్పించడం. ఈ పండుగలో మహిళల పాత్ర అత్యంత విశిష్టమైనది. తలపై బోనం మోసుకుని అమ్మవారికి సమర్పించే ప్రతి మహిళలో భక్తి మాత్రమే కాదు, కుటుంబానికి, సమాజానికి ఆధారమైన శక్తి ప్రతిఫలిస్తుంది. తెలంగాణ సంస్కృతిలో స్త్రీకి ఉన్న గౌరవాన్ని బోనాలు అత్యంత అందంగా ఆవిష్కరిస్తాయి. పోతురాజు వీరనృత్యం ధైర్యానికి ప్రతీక. రంగం భవిష్యత్తుపై ప్రజల విశ్వాసానికి ప్రతీక. ఘటాల ఊరేగింపులు సామూహిక భక్తికి ప్రతీక. డప్పుల మోత తెలంగాణ జానపద సంస్కృతికి ప్రతిధ్వని.



ఈ సంప్రదాయాలన్నీ కలిసి బోనాలను ప్రపంచంలోనే ప్రత్యేకమైన ప్రజా సాంస్కృతిక ఉత్సవంగా నిలబెడుతున్నాయి. బోనాల గొప్పతనం భక్తిలో మాత్రమే కాదు, సమాజాన్ని ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కూడా ఉంది. కులం, మతం, భాష, ప్రాంతం అనే భేదాలు లేకుండా లక్షలాది మంది ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ఇదే హైదరాబాద్ గంగాజమున తహజీబ్‌కు ప్రతీక. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ బలం అయితే, హైదరాబాద్‌లో బోనాలు దానికి సజీవ రూపం. నేటి తరానికి బోనాలు ఒక సాంస్కృతిక పాఠశాల. ఆధునికతను స్వీకరిస్తూనే సంప్రదాయాలను ఎలా కాపాడుకోవాలో ఈ పండుగ నేర్పుతుంది. మూలాలను మరచిపోయిన సమాజం తన భవిష్యత్తును నిర్మించుకోలేదనే విషయాన్ని గుర్తు చేస్తుంది. బోనాల పండుగకు దేశ విదేశాల నుంచి వచ్చే సందర్శకులు తెలంగాణ జానపద కళలు, ఆలయ సంప్రదాయాలు, స్థానిక ఆహార సంస్కృతి, హస్తకళలను ఆస్వాదిస్తున్నారు. వేలాది చిన్న వ్యాపారులు, కళాకారులు, పూల వ్యాపారులు, చేతివృత్తిదారులకు ఈ పండుగ జీవనోపాధిని కల్పిస్తోంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బోనాల మహోత్సవాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక సౌకర్యాలు, ప్రజా రవాణా ఏర్పాట్లను సమన్వయంతో అమలు చేస్తున్నాం. ప్రభుత్వం, పోలీసులు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, విద్యుత్, ఆరోగ్య, రవాణా తదితర శాఖలు సమష్టిగా పనిచేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రిగా నాకు బోనాలు ఒక పరిపాలనా కార్యక్రమం మాత్రమే కాదు. తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసే సాంస్కృతిక బాధ్యత. ప్రతి భక్తుడు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకోవడం, ప్రతి ఆలయంలో ఉత్సవాలు వైభవంగా జరగడం, ప్రతి పౌరుడు సురక్షితంగా ఉండడం మా ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం. బోనాలు మనకు ఒక శాశ్వత సందేశాన్నిస్తాయి అభివృద్ధి అంటే కేవలం ఎత్తైన భవనాలు, విశాలమైన రహదారులు, ఆధునిక మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు; మన సంస్కృతిని, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం కూడా. హైదరాబాద్ ఎంత ఆధునిక మహానగరంగా ఎదిగినా, దాని హృదయం మాత్రం అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ సంస్కృతీ సుగంధంతో పరిమళిస్తుంది. అదే బోనాల మహిమ. అదే హైదరాబాద్ ఆత్మ. అదే తెలంగాణకు గర్వకారణం.

# 'సర్'లో సర్వమూ నిరంకుశత్వమే

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణలో మొదలైన 'సర్' (ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమం ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఓటర్ కార్డు ఉంది కాబట్టి మా ఓటుకు ఏ ఢోకా లేదని చదువుకున్న మధ్యతరగతి వాళ్ళు, ప్రతిసారీ జరిగినట్లే ఇప్పుడు కూడా ఓటర్ నమోదు జరిగిపోతుందని శ్రామికవర్గ ప్రజలు, అసలిందంతా ముస్లిం ఓటర్లను తీసెయ్యటానికి కాబట్టి మనకేం కాదని ముస్లిమేతరులు భావిస్తున్నారు. ఇప్పటికే బిహార్, బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను గమనించిన ప్రజలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు భయాందోళనలో ఉన్నారు. గత సంవత్సరం ఎన్నికల సంఘం దేశం మొత్తం మీద ఈ ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ చేపడతామని, 2002లో ఇటువంటి ప్రత్యేక సవరణ జాబితా విడుదల చేశామనీ, దాని తర్వాత ఇప్పుడు చేస్తున్నామనీ ప్రకటించింది. వెనక్కి తొంగి చూస్తే, అప్పటి జాబితా తయారీకి ప్రచార ప్రయత్నం 1999లో ప్రారంభమైందని, 2003లో జాబితాను ప్రచురించారని తెలుస్తుంది. దీనివల్ల ఓటర్లు ఇబ్బందులు పడిన సమాచారం కానీ, అంతకు ముందు ఓటర్ల జాబితాతో లింకు చేసుకోవాలని, లేక తమ తల్లిదండ్రుల పేర్లతో లింకు చేసుకోవాలని, లేని వాళ్ళు సాక్ష్యాధారాలు ఇవ్వాలనే షరతులు కూడా మనకు అప్పటి వార్తల్లో కనిపించవు. జరుగుతున్న ప్రత్యేక 'సమగ్ర' ఓటర్ల జాబితాలోని షరతులు, రెండు దశాబ్దాల ముందటి జాబితాతో తప్పనిసరిగా లింకు చేసుకోవాలనే నియమం, ఓటర్ల గుర్తింపు పత్రాల సమర్పణ మొదలైనవి మనకి 'ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950'లో కానీ, 'ఓటర్ల నమోదు నియమాలు 1960'లో గానీ దొరకవు. ఇవన్నీ 'అవస రానికి తగ్గట్లు ప్రమాణాలని పెట్టొచ్చు' అని చట్టంలో ఉన్న నియమాన్ని ఎన్నికల సంఘం విస్తృతంగా, నిరంకుశంగా విస్తరించి తయారుచేసిన ఫలితం. విదేశీ చొరబాటుదారులు ఓటర్ గుర్తింపు కార్డులు తెచ్చుకుని తమ ఓట్ల ద్వారా రాజకీయాలని శాసిస్తున్నారనే ప్రచారోద్యమం భారతీయ జనతా పార్టీ విపరీతంగా చేస్తూ వస్తోంది. 2018లో అస్సాంకున్న సంక్లిష్ట వలసల చరిత్ర నేపథ్యంలో, ఎప్పటి నుంచో ఒప్పుకున్న డిమాండ్‌ని అనుసరించి రాష్ట్ర పౌరుల జాబితా తయారు చేస్తే, ముస్లింల కన్నా హిందువులు ఎక్కువగా తొలగింపబడ్డారు. దాంతో అసలు ఇక్కడ కాదు, దేశమంతా చొరబడ్డారు అంటూ జాతీయ పౌరుల జాబితా తయారు చేస్తామని 2019లో ప్రకటించారు. పౌరసత్వ చట్టాల్లో మతపరమైన ప్రమాణాలని ప్రవేశపెడితే అంతర్జాతీయ నిరసనతో పాటు దేశవ్యాప్త ప్రతిఘటన రావటంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. కానీ, ఈవీఎంలతో పాటు, ఓటర్ల జాబితాను ఎంత తారుమారు చేసినా 2024 ఎన్నికల్లో ఎదురుదెబ్బ తినటంతో, 2025లో ఈ ఆయుధాన్ని కొత్త రూపంలో ప్రచారంలోకి తెచ్చారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీ ఓటర్లని ఏరివేస్తామంటూ పౌరసత్వంతో దీన్ని జత చేశారు. ఒకప్పుడు అస్సాంకి మాత్రమే పరిమితమైన ఈ పౌరసత్వ పరీక్షని ఇప్పుడు అందరికీ వర్తింపజేస్తున్నారు.

భారత పౌరసత్వ చట్టం బ్రిటిష్ ఇండియా విభజన నేపథ్యంలో ఏర్పడటంతో మొదటి నుంచీ కొన్ని షరతులు ఉంటూ వచ్చాయి. అస్సాం ఒప్పందం తర్వాత, 1986లో తెచ్చిన పౌరసత్వ చట్ట సవరణలో... భారత పౌరులు కావాలంటే పుట్టుకతో పాటు, కనీసం తల్లి గానీ, తండ్రి గానీ పౌరులు అయ్యుండాలనే నిబంధన, ఆ తర్వాత 2003లో తల్లిదండ్రులు ఇద్దరూ కూడా పౌరులు అవటమే గాక, అక్రమ వలసదారులు అయ్యుండకూడదని, అటువంటి వారిని 'విదేశీయులుగా' పరిగణించి 'నిర్బంధ శిబిరాలకు' తరలించాలనే నిబంధన తెచ్చారు. ఈ సవరణలని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వాళ్ళు సమర్థించారు.

# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార?గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు. ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు?ఉపాధి?అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

## ఏపీ అభివృద్ధిపై మోదీ ప్రశంసలు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. మిత్రుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, ప్రధానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఏపీ పట్ల ప్రధానికి ఉన్న ఆప్యాయత, ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని అన్నారు. 2024లో కూటమి అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో, వ్యవస్థల విధ్వంసంతో వెంటిలేటర్‌పై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోదీ అందించిన అండదండలతోనే రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగామని, ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రధాని ప్రోత్సాహమే బలమైన పునాది అని ఆయన అభివర్ణించారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులతో పాటు, కోట్లాది ఆంధ్రుల మనోభావాలను గౌరవిస్తూ విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణకు, రాయలసీమలో డిఫెన్స్ ప్రాజెక్టుకు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రధాని అండగా నిలిచారని చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ సంకల్పించిన 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని చేస్తున్న కృషికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐదు కోట్ల ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

## ఇంటింటికీ టీడీపీ: 14.60 లక్షల ఇళ్లను సందర్శించిన నేతలు.. పర్యవేక్షిస్తున్న లోకేశ్

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'ఇంటింటికీ టీడీపీ 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధిసంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది. గత ఆరు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14.60 లక్షల ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాయి. శనివారం ఒక్కరోజే కూటమి నాయకులు, కార్యకర్తలు సుమారు 2.60 లక్షల కుటుంబాలను కలిశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, అన్ని స్థాయిల నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమ పురోగతిని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎప్పటికప్పుడు నియోజకవర్గాల వారీగా సమీక్షిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతూ కార్యక్రమాన్ని మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం, కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ అత్యధిక చోట్ల కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

# సరిహద్దులో కాపలా కాస్తున్న జవానుకు సొంత ఊరిలో కష్టాలు.



**నా భూమిని ఇప్పించండి.**
**వీడియో ద్వారా వేసుకుంటున్న జవాన్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు బీఎస్ఎఫ్ జవాను వీడియో ద్వారా విజ్ఞప్తి.**

రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 1 (నంది పత్రిక): దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి దేశాన్ని కాపాడుతున్న ఒక సైనికుడి సొంత భూమి కబ్జాకు గురైంది. అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతో ఆ జవాను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు వీడియో ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే... నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన కందూరి పద్మనాభ రావు కుమారుడు కందూరి రమేష్ బాబు ప్రస్తుతం కాశ్మీర్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. రమేష్ బాబుకు తన స్వగ్రామంలో పాత సర్వే నెంబర్ 855, ఎల్.పి నెంబర్ 1606 పరిధిలో 1-76 సెంట్ల భూమి ఉంది. అయితే, పక్కనే ఉన్న గోనం పల్లె గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నాడని రమేష్ బాబు ఆరోపిస్తున్నాడు. రీ సర్వేలో 855 సర్వే నెంబర్ 853 గా మార్పు చేశారనీ, తన భూమిని కాపాడుకునేందుకు రమేష్ బాబు తండ్రి ఇప్పటికే రెండు సార్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అలాగే ఎంఆర్ఓ తో పాటు జిల్లా కలెక్టర్‌కు సైతం అర్జీలు పెట్టుకున్నాడు. అయినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా తన సమస్యపై స్పందించలేదని, కనీస సమాధానం ఇవ్వలేదని ఆయన వాపోయాడు. "ప్రాణాలకు తెగించి కాశ్మీర్ బోర్డర్లో డ్యూటీ చేస్తున్నాం. కానీ, మా సొంత భూమిని ఎవరూ రక్షించడం లేదు" అంటూ రమేష్ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా చొరవ తీసుకుని, ఆక్రమణకు గురైన తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరాడు.





## 35వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించండి

### కమీషనర్ నయీమ్ అహ్మద్ కి వినతి పత్రం సమర్పించిన... మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ మరియు పంజరాపోల్ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు లేకపోవడం చేత మా వార్డు ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారని మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లలితమ్మ కమీషనర్ గారికి సమస్యలను వివరిస్తూ మా వార్డు ఆదోని మున్సిపాలిటీకి దూరంగా ఉంటుందని అందువల్ల గత ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల అమరావతి నగర్ కాలనీ ఏర్పాటు అయ్యి 30సంవత్సరాలు పూర్తైన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని లలితమ్మ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి కూటమి ప్రభుత్వం ద్వారా స్టేట్ అర్బన్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా త్వరలో భారీగా నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని కమీషనర్ గారితో చర్చించడం జరిగింది. స్టేట్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులు రాగానే మా అమరావతి నగర్ వార్డుకు నిధులు కేటాయించాలని, మా వార్డు అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ నయీమ్ అహ్మద్ గారికి మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఎంపిక ..



సిరివెళ్ల (నంది పత్రిక) రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన,అండర్- 17 అండర్ -23 విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల యాజమాన్యం తెలిపింది.

**వాలీబాల్ విభాగంలో :-** వెంకట సంతోష్ (ఈ ఈ ఈ) గోవర్ధన్ (జుజుజు) శశాంక్ (ఈ ఈ ఈ). ఖో-ఖో విభాగంలో:- బి. రవి తేజ (ఈ ఈ ఈ) కె. సలీం (జుజుజు)

ఎస్. సమియుల్లా (జజు) కబడ్డీ విభాగంలో:- సురేంద్ర ( జుజుజు) పెద్దన్న ( జుజుజు)

ఖో-ఖో (బాలికలు):- విభాగంలోసుసన్ మేరీ (జవీజు) నాగ నిషా ( జుజుజు)వాలీబాల్ విభాగంలో :- రమ్య సాత్వికరన్నింగ్ విభాగంలో:-జహీరా 100 2అ౦ ప్లేస్ (జుజుజు) చరణ్ 100 1ర్ ప్లేస్( జవీజు) ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దినేష్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ మల్లికార్జున రెడ్డి, ప్రిన్సిపాల్ డా. హరి ప్రసాద్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, అమరావతి ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ ూ. వెంకటరామిరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ పోటీలకు సిద్ధమవుతున్నారని ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల యాజమాన్యం క్రీడలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విల్సన్ కుమార్ అధ్యాపకుడు సిబ్బంది పాల్గొన్నారు..

## బండి వెంకట సుబ్బారెడ్డి మృతికి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సంతాపం



కడప నంది పత్రిక ప్రతినిధి ఆగస్టు 01కడప నగర మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి తండ్రి బండి వెంకట సుబ్బారెడ్డి (79) గుండెపోటుతో మృతి చెందడం పట్ల వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం కడప నగరంలోని బండి వెంకట సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లిన రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బండి నిత్యానందరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి దీప్తి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి ఆకస్మిక మరణం తనను తీవ్రంగా కలచివేసిందని రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బండి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోనిబ్బరం కలగాలని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కుటుంబానికి శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్: తెలంగాణ స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ

అసెంబ్లీలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నిరోధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహకాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవ లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు హాజరయ్యారు. సమావేశంలో విద్వేష ప్రసంగాలు, క్రైమ్ బిల్లు ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ పరిధిలో సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకుంటూనే, ఇతరులను వ్యక్తిగతంగా దూషించడం లేదా విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా ఉండేలా బలమైన చట్టం తీసుకురావడమే తమ కమిటీ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఈ క్రైమ్ అండ్ హేట్ స్పీచ్ బిల్లుపై పూర్తి నివేదికను అసెంబ్లీకి సమర్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో కమిటీ మరోసారి సమావేశం కానుంది. వివిధ రాజకీయ పార్టీలతో పాటు సమాజంలోని ప్రముఖులు, నిపుణుల సలహాలను పరిగణనలోకి తీసుకుని నివేదికను తుదిరూపు ఇస్తామన్నారు. ఈ చట్టం ఎవరి హక్కులనూ కాలరాయదని, కేవలం సభ గౌరవాన్ని, వ్యక్తుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకేనని భరోసా .

## నంద్యాల రైతునగరంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి





నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 01 ( నంది పత్రిక )

నంద్యాల పట్టణం 22 వార్డ్ లోని రైతునగర్ ప్రాంతంలో శనివారం రోజున "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు 22 వార్డ్ ఇంచార్జి కోమలి మధు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా స్వయంగా పాల్గొన్నారు. మంత్రి మరియు కలెక్టర్ రైతునగర్‌లోని లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి, వృద్ధులకు, అర్హులకు స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేశారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా మంత్రి ఫరూక్ వృద్ధులను ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని అన్నారు ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 1 వ తేదీ నంద్యాల 22 వ వార్డ్ రైతునగరం నందు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో

ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వోలు శ్రీనివాసులు , శ్రీవాణి, టిడిపి నాయకులు కోమలి మధు, గడ్డం మధుమోహన్ రెడ్డి , వెంకటసుబ్బారెడ్డి , పెద్ద సుబ్బయ్య, వేణుగోపాల్, పెద్దన్న, శ్రీనివాసులు, బుడ్డన్న , లింగారెడ్డి, రామకృష్ణారెడ్డి మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే నేరుగా పింఛను నగదు పంపిణీ చేసే కార్యక్రమశీలో బాగంగా...



సిరివెళ్ల (నంది పత్రిక) ఈ రోజు అనగా శనివారం నాడు ఉమ్మడి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో నిర్వహించిన చీ= భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్న కోటపాడు నీటి సంఘం చైర్మన్ చిలుకల రాం పుల్లయ్య, 70వ బూత్ ఇన్చార్జి సుబ్బారావు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచానికి పరిమితమైన వారికి 15 వేల పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే డోర్ టు డోర్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. అందులో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని రాం పుల్లయ్య తెలిపారు.

## బలపాలపల్లె లోఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ.

బేతంచెర్ల ఆగష్టు 01( నందిపత్రిక ). బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి మరియు 227 బూత్ కన్వీనర్ రాచపోగుల ఈశ్వరయ్యలు కొలుములపల్లె స్వర్ణ వార్డు - స్వర్ణ గ్రామం కార్యాలయం విఆర్వో రాంగోపాల్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్,విలేజ్ సర్వేయర్ మంజునాథ్,విలేజ్ వెటర్నరీ డాక్టర్ వినయ్ లు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి,ప్రజలతో మమేక మయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపింఛన్లను పంపిణీ చేయడంతో వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలకు ఆర్థికంగా కొంతమేర ఊరట నిస్తుందన్నారు. గత రెండు నెలల కిందట ఇద్దరు పురుషులు పింఛన్ తీసుకుంటూ అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని వారి భర్తల స్థానంలో నక్కల పార్వతమ్మ,చిన్న వెంకటి గారి లక్ష్మమ్మ లకు, విలేజ్ సర్వేయర్ జి.మంజునాథ్ ఆధ్వర్యంలో రెండు కొత్త స్వాజ్ పింఛన్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రజల సమస్యలు తీర్చడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుశీదని వారు స్పష్టం చేశారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బలపాలపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిక్కిలి మాదన్న(పెద్ద కిర్రు),మంత్రి కోటేశ్వరయ్య,పిక్కిలి మధుశేఖర్ లతో పాటు పించన్ తీసుకునే లబ్ధిదారులు పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# డ్రై సోయింగ్ విధానానికి మొగ్గుచూపుతున్న రైతులు...





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 1:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామంలో వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు.సంప్రదాయ వరి సాగుకు భిన్నంగా నీటి వినియోగం,పెట్టుబడి వ్యయం తగ్గించుకొని మెట్ట పద్దతిలో అధిక విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేస్తున్నారని ఏఓ పేర్కొన్నారు. డ్రై సోయింగ్ విధానంలో ఎకరాకు 5 వేల ఖర్చు తగ్గడమే కాకుండా.. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చి.. దిగుబడి కూడా పెరుగుతుండటంతో మండలంలో చాలా మంది రైతులు ఈ విధానాన్నే పాటిస్తున్నారు. అయితే అధిక దిగుబడులను పొందాలంటే సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏఓ సూచిస్తున్నారు.డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా పంట 7 నుండి 10 రోజులు ముందగా కోతకు వస్తుంది, నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు. కాబట్టి సాగు ఖర్చు ఎకరానికి రూ. 2500 నుండి 3 వేల వరకు తగ్గుతుంది. మొక్కల సాంద్రత సరిపడా ఉండటం వలన దిగుబడి 10 నుండి 15 శాతం వరకు పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకొని కూలీల కొరతను అధిగ మించవచ్చు. ప్రతి కూల వాతావరణ పరిస్థితులలో పంట కాలం కోల్పోకుండా చేతికి వస్తోంది. నీరు అందుబాటులో ఉన్నప్పుడే వరిసాగు చేసుకునే అవకాశముంది. అయితే ఈ విధానంలో కలుపు సమస్య అధికంగా ఉంటుంది. కలుపు నివారణ చర్యలు చేపడుతూనే సకాలంలో ఎరువుల యాజమాన్యం చేపట్టాలి అని వారు తెలిపారు.భూమికి ఎంత మేర పోషకాలు అవసరమో.. అంతే వేయడం వల్ల పెట్టుబడులు కూడా తగ్గుతాయి. వరికి ముఖ్యంగా నత్రజని, భాస్వరం, పొటాష్ అధికంగా అవసరమైన పోషకాలు. వీటితో పాటు సూక్ష్మపోషకాల లోపాలు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 15 వరకు పెంపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద గ్రామ యూనిటీగా వరి మండల యూనిట్ గా మొక్కజొన్న, మినుము,కొర్ర,సజ్జ మరియు జిల్లా యూనిట్ గా జొన్న పంటలకు ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవడానికి ప్రభుత్వము ఆగస్టు 15 వరకు పొడిగించినట్లు ఏఓ తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణం పొందిన రైతులు బ్యాంకు శాఖ నందు బీమా పొందవచ్చన్నారు. రుణం పొందని రైతులు సమీప మీ సేవ కేంద్రాలు, సిఎస్సి సెంటర్లలో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. అలాగే వరి పంటకు ప్రత్యామ్నాయంగా పెసర, ఆముదం, నువ్వులు, కొర్ర, సజ్జ లాంటివి సాగు చేయాలని, ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట మరియు నోటిఫైడ్ పంటలకు బీమా నమోదు చేయించుకోవాలని ఏఓ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది హిమ బిందు, శ్రీనివాసరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గంలో కూటమి ధర్మాన్ని పాటించడం లేదని జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య విమర్శ



**పోరుమామిళ్ల: ఆగస్టు 01 ( నంది పత్రిక )**రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో కూటమి స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించడం లేదని పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, బద్వేల్ నియోజకవర్గంలో కూటమి భాగస్వామ్య పార్టీలకు తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని అన్నారు. ముఖ్యంగా ఇంటింటి ప్రచారానికి వినియోగిస్తున్న కరపత్రాలు, ప్రచార సామగ్రిలో కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన నాయకుల ఫొటోలు లేకపోవడం ప్రోటోకాల్‌కు విరుద్ధమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అంటే ఒకే పార్టీ ప్రభుత్వం కాదని, ప్రజలు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కలిసి ఏర్పరచిన ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రచార కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాలు, ప్రజా వేదికలు అన్నింటిలోనూ కూటమి భాగస్వామ్యాన్ని ప్రతిబింబించేలా వ్యవహరించాలని సూచించారు.ఇలాంటి అంశాలపై ప్రజల్లో కూడా చర్చ జరుగుతోందని, కూటమి ప్రభుత్వం అయితే అన్ని భాగస్వామ్య పార్టీలకు సమాన గౌరవం, సమాన గుర్తింపు ఉండాలని ప్రజలు గుసగుసలాడుతున్నారని లక్ష్మయ్య అన్నారు. ఒక పార్టీకి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం కూటమి భావనకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాల్లోనూ అన్ని భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలకు సమాన అవకాశాలు కల్పించాలని, ప్రచార కరపత్రాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రిలో కూటమి భాగస్వామ్య పార్టీలకు తగిన స్థానం ఇవ్వాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు అన్ని భాగస్వామ్య పార్టీల కార్యకర్తలు సమష్టిగా కృషి చేశారని, అందువల్ల ప్రభుత్వ కార్యక్రమాల అమలులోనూ అదే సమన్వయం కనిపించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ధర్మాన్ని ప్రతి స్థాయిలో పాటిస్తూ, అన్ని పార్టీలను సమానంగా గౌరవించే విధంగా అధికారులు, స్థానిక నాయకులు వ్యవహరించాలని లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు వికాసానికి 'లక్ష ఉత్తరాల' సమరం!

### పాలకుల దృష్టికి పాలసీ డిమాండ్లు.. స్వచ్ఛందంగా కదలివస్తున్న జనం రాజకీయాలకు అతీతంగా 'పోస్టల్ కార్డుల' ఉద్యమం

**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** దశాబ్దాలుగా వెనుకబాటుతనంతో అలమటిస్తున్న సీమ గుండెకాయ కర్నూలు జిల్లా సర్వాంగీణ అభివృద్ధియే లక్ష్యంగా బృహత్తర ఉద్యమం రూపుదిద్దుకుంది. డాక్టర్ తిరుపాల్ రెడ్డి పిలుపుతో చేపట్టిన 'లక్ష పోస్టల్ కార్డుల' సంకల్ప కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా మారుతోంది. రాజకీయ పక్షపాతాలు, పార్టీ సరిహద్దులను దాటుకుని గ్రామ గ్రామాన ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తమ కలల వినతిపత్రాలను పోస్టల్ కార్డుల రూపంలో పంపుతున్నారు.



**ఉద్యమ ప్రతినిధుల స్పష్టమైన డిమాండ్లు ఇవే:** అభివృద్ధి శ్రేణిలో '4వ జోన్': విశాఖపట్నం, అమరావతి, తిరుపతి సరసన కర్నూలును రాష్ట్రంలోనే 4వ ప్రధాన అభివృద్ధి జోన్‌గా గుర్తించి నిధులు కేటాయించాలి.

**రవాణా విప్లవం:** కర్నూలు నుండి మంత్రాలయం, నంద్యాల, విజయవాడ మార్గాల్లో నూతన రైల్వే కనెక్టివిటీ పెంపొందించాలి. ఓర్వకల్లు విమానాశ్రయాన్ని పూర్తిస్థాయిలో విస్తరించాలి.వైద్య, విద్యా రంగాల హబ్: కర్నూలులో ఆయుష్మాన్ ఆసుపత్రులు, నూతన మెడికల్ కాలేజీలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలను నెలకొల్పాలి.ఐటీ & పారిశ్రామిక వికాసం: నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేలా ఐటీ కారిడార్లు, పారిశ్రామిక ఎస్టేట్లను ఏర్పాటు చేయాలి.సాగు, తాగునీటి హామీ: దశాబ్దాల కలలైన గుండ్రేవుల, వేదవతి, తుంగభద్ర పరివాహక సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.క్రీడా మౌలిక వసతులు: జాతీయ స్థాయి పోటీలకు అనువుగా అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ, ఫుట్‌బాల్ స్టేడియంల నిర్మాణం చేపట్టాలి.

**"సీమ ముఖచిత్రం మారాలి!"** ఈ సందర్భంగా పాణ్యం నాయకులు డీ. మద్దిలేటి రెడ్డి, గొంతిపల్లె మాలతి, రవితేజ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వర్ణ యాదవ్, మల్లికార్జున, తదితరులు స్థానిక పోస్టాఫీసు వద్ద పోస్ట్ బాక్స్‌లో తమ డిమాండ్ల కార్డులను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కర్నూలు వెనుకబాటుతనానికి చరమగీతం పాడే సమయం వచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని ఈ న్యాయమైన కోరికలను తీర్చి, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి" అని స్పష్టం చేశారు.

## విద్యుత్తు బిల్లులను ఆన్లైన్ కాకుండా పాత పద్ధతిలోనే కొనసాగించాలి



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 01 . (నంది పత్రిక ):**రాష్ట్ర ప్రభుత్వము విద్యుత్ బిల్లులను విద్యుత్ వినియోగదారులు ఆన్లైన్ ద్వారా చెల్లించాలనే దాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ఏ ధనుంజయ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ నాయకులు సరోజమ్మ లక్ష్మీదేవి. కలసి విద్యుత్తు డి ఈ శ్రీనివాస రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అట్టడుగు వర్గాల వారు పేద సాధ వారు స్మార్ట్ ఫోన్లు లేనివారు అనేకమంది ఉన్నారు వారు ఆన్లైన్ ద్వారా బిల్లులు చెల్లించాలంటే ఏ రకంగా చెల్లిస్తారని అన్నారు.విద్యుత్ పై వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి గా తెలియజేస్తున్నాం.విద్యుత్ వినియోగదారులు వీఆర్వో కౌంటర్ల దగ్గరికి వెళ్లి విని తిరిగి పోతున్నారు వారు ఇంటిలో ప్రశాంతంగా పండుకుంటారు మరల విద్యుత్ అధికారులు వారి వీళ్ళ దగ్గరకు తప్పక వెళ్లాల్సిన అవసరం వస్తుంది కనుక వీఆర్వో కౌంటర్ల లోనే బిల్లులు కట్టించుకునే విధంగా విద్యుత్ డిఈ చూసుకోవాలని అన్నారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్‌లో రోగుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించి, పలు ఓ.పీ విభాగాలను సందర్శించారు. అనంతరం ఎమర్జెన్సీ విభాగాన్ని తనిఖీ చేసి, రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై ఆరా తీశారు. డయాగ్నొస్టిక్ బ్లాక్ 3వ, 4వ అంతస్తుల్లో ఏర్పాటు కానున్న నూతన క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సంబంధించిన అధునాతన పరికరాలను పరిశీలించారు. అలాగే ఆసుపత్రి పరిశుభ్రత, నిర్వహణను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమని సూపరింటెండెంట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గారితో పాటు సి యస్ ఆర్ ఎం ఓ డా పి. పద్మజ డిప్యూటీ సీయస్ ఆర్ ఎం ఓ డా వి. పద్మజ ఆర్ ఎం ఓ డా వెంకట రమణ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

## 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో భాగంగా రుద్రవరం గ్రామంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో రుద్రవరం గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ** "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు,పద్మ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ జయన్న,స్థానిక టీడీపీ నాయకులు విక్రమ్, నరసింహులు, చంద్రన్న, రసూల్, వెంకటేష్ గౌడ్, శివ, సతీష్,కృష్ణమూర్తి,సురేష్,నాగ మద్దిలేటి, సుంకులమ్మ వినోద్,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జిలు, స్థానిక నాయకులు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతునగర్ లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 01 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 22వ వార్డు రైతునగర్ నందు గల శ్రీ గౌరీ కేదార్ నాథ్ స్వామి దేవస్థానము (మరకతలింగం) ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కత్తిరించి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర దేవస్థాన పరిసరాల్లో భక్తుల మరియు స్థానిక ప్రజల తాగునీటి అవసరాల కోసం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు . శ్రీ గౌరీ కేదార్ నాథ్ స్వామి ఆలయానికి వచ్చే భక్తులతో పాటు, రైతునగర్, నూనపల్లె వాసులు ఈ ఉచిత తాగునీటి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ వేసవి కాలంలోనే కాకుండా నిరంతరం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆలయ కమిటీ మరియు నిర్వాహకులు తీసుకున్న ఈ చొరవ ప్రశంసనీయమని, స్థానిక ప్రజలు ఈ సదుపాయాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మధుమోహన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పెద్ద సుబ్బయ్య, వేణుగోపాల్, పెద్దన్న, శ్రీనివాసులు, బుడ్డన్న, లింగారెడ్డి, చలం బాబు, రామకృష్ణారెడ్డి , ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతునగర్ మరియు నూనపల్లె ప్రాంతాల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ కేదార్ నాథ్ స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 01 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 22వ వార్డు రైతునగర్ లో వెలసిన ప్రసిద్ధ శ్రీ గౌరీ కేదార్ నాథ్ స్వామి దేవస్థానమును (మరకతలింగం) శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరై దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గౌరవ మంత్రివర్యులు ఫరూక్ కు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు కు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో మంత్రివర్యులు, చైర్మన్ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాన్ని బహూకరించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మరకతలింగంగా భక్తుల పూజలందుకుంటున్న శ్రీ గౌరీ కేదార్ నాథ్ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నంద్యాల నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా తాము ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు . దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మధుమోహన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పెద్ద సుబ్బయ్య, వేణుగోపాల్, పెద్దన్న, శ్రీనివాసులు, బుడ్డన్న, లింగారెడ్డి, రామకృష్ణారెడ్డి , ఆలయ ధర్మకర్తలు, ప్రముఖ నాయకులు, స్థానిక వార్డు ప్రతినిధులు, రైతునగర్ మరియు నూనపల్లె ప్రాంతాల భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# ఐ.టి.ఐ. రెండవ విడత ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడగింపు

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 1 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల) రెండవ విడత ప్రవేశములకు ధరఖాస్తు గడువు పొడగించినట్లు కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభూత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థి, విద్యార్థినులు ఆగష్టు 10 వ తేది వరకు ఠ్ఖుఎఅంంఅశీఅం.ఖఙూ.స్త్రశీఙ.ఱఅ/ఠఱ అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కలదు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్ధులు ఆగష్టు 11 వ తేది సాయంత్రం 4:00 గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు. 12-08-2026 వ తేది ఉదయం 09.00 గంటలకు నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. పొడగించిన ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.



# నాడు నేలపై చిగురించిన స్నేహం నేడు రక్తదానంతో సేవాబంధం!



## చెక్కుచెదరని స్నేహానికి దర్పణం.. రుద్రవరం 2002-07 బ్యాచ్ బంధం "కష్టంలో తోడుండేవాడే నిజమైన స్నేహితుడు.. ఆ స్నేహానికి కులం, మతం, అంతస్తుల భేదం లేదు!"

ఈ నానుడికి అక్షరాల ప్రాణం పోస్తున్నారు నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. చిన్నప్పుడు నేల పై కూర్చొని చదువుకుని, కలిసి ఆడుకుని, అల్లరి చేసిన ఆ స్నేహితులు.. ఇప్పుడు ఆపదలో అండగా నిలుస్తూ, సమాజ సేవలో భాగస్వాములవుతూ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 2002 నుండి 2007 వరకు ఆ పాఠశాలలో చదువుకున్న సుమారు 130 మంది విద్యార్థుల స్నేహ బంధం, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలపై 'నంది' దినపత్రిక ప్రత్యేక కథనం.

**భిన్న రంగాలు.. ఏకైక బంధం** కాలం గడిచే కొద్దీ ఎవరి జీవితాల్లో వారు స్థిరపడ్డారు. ఆ 130 మంది విద్యార్థుల్లో నేడు కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా, మరికొందరు వ్యవసాయదారులుగా ఉన్నారు. కొందరు దేశ సరిహద్దుల్లో సైనికులుగా, నౌకాదళంలో వీరులుగా సేవలందిస్తుండగా.. ఇంకొందరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, పోలీసులుగా, నర్సులుగా, మీడియా రంగంలో, ఉపాధ్యాయులుగా రాణిస్తున్నారు. వ్యాపారాలు చేసుకునే వారు, కుల వృత్తులు నమ్ముకున్న వారు కూడా ఉన్నారు. వృత్తులు వేరైనా, వారుండే ప్రాంతాలు వేరైనా వారి మనసులు మాత్రం ఎప్పుడూ 'స్నేహం' అనే దారంతో కలిసే ఉన్నాయి. బయట ప్రాంతాల్లో ఉన్నవారు ఫోన్ల ద్వారా, ఊర్లో ఉన్నవారు రోజూ కలుసుకుంటూ ఆప్యాయతలు పంచుకోవడం ఈ బ్యాచ్‌కే సొంతం.

**ఆపదలో ఆసరా..ప్రాణస్నేహానికి నిలువెత్తు అద్దం**

**"స్నేహమంటే కలిసి నవ్వడం మాత్రమే కాదు.. కన్నీళ్లు తుడవడం కూడా!"** ఉరుకులు పరుగుల జీవితంలో కూడా తమ తోటి స్నేహితుడికి లేదా వారి కుటుంబానికి ఏదైనా ఆపద వస్తే, "మేమున్నాం" అంటూ ఈ బ్యాచ్ మొత్తం ముందుకొస్తుంది. ఎవరికి తోచిన సహాయం వారు అందిస్తూ, ఆ మొత్తాన్ని స్నేహితుడి కుటుంబానికి అందించి కొండంత అండగా నిలుస్తున్నారు. దురదృష్టవశాత్తు తమ స్నేహితుల్లో ఎవరైనా అకాల మరణం చెందితే, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఆ చిన్నారుల పేరు మీద బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేసి నిజమైన స్నేహానికి అర్థం చెబుతున్నారు.

**18 ఏళ్ల తరువాత.. ఓ మధుర ఘట్టం (ఆత్మీయ సమ్మేళనం)**

తమను తీర్చిదిద్దిన గురువులను, కలిసి చదివిన మిత్రులను కలుసుకోవాలన్న సంకల్పంతో 2025 మే 11వ తేదీన అంగరంగ వైభవంగా 'పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రతి గురువునూ పేరుపేరునా గుర్తుపెట్టుకుని, వారిని ఆహ్వానించి సగౌరవంగా సన్మానించారు. వందలాది మందిని ఒకచోట చేర్చడం కష్టమైనప్పటికీ, చక్కటి వసతులు ఏర్పాటు చేశారు. తమతో చదివిన విద్యార్థినులను స్వంత తోబుట్టువులుగా భావించి, వారికి చీరెలు పెట్టి గౌరవించిన తీరు అందరి హృదయాలను కదిలించింది. సుమారు 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు భావోద్వేగాలకు లోనయ్యారు. ఇదే సమయంలో తమ మధ్య లేని, అకాల మరణం పొందిన స్నేహితులకు కన్నీటి నివాళులు అర్పించారు.

**సేవా మార్గంలో మహిళల భాగస్వామ్యం..**

ఆత్మీయ సమ్మేళనం తరువాత ఈ బ్యాచ్ ఐకమత్యం మరింత బలపడింది. కేవలం అబ్బాయిలే కాకుండా, అమ్మాయిలు కూడా సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించడం వారి మధ్య ఉన్న అన్నాచెల్లెళ్ల బంధాన్ని, ఐకమత్యాన్ని చాటిచెబుతోంది.

**స్నేహితుల దినోత్సవం వేళ.. మెగా రక్తదాన శిబిరం**

ఇప్పటివరకు తమ స్నేహితులకు, వారి కుటుంబాలకు మాత్రమే అండగా ఉన్న ఈ పూర్వ విద్యార్థుల బృందం.. ఇప్పుడు సమాజ సేవ వైపు మరో గొప్ప అడుగు వేసింది. నేడు 'స్నేహితుల దినోత్సవం' సందర్భంగా కేవలం శుభాకాంక్షలు చెప్పుకోవడానికే పరిమితం కాకుండా, ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమాజానికి ఉపయోగపడేలా 'మెగా రక్తదాన శిబిరం' ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేస్తుండటం విశేషం."రక్తం పంచుకుని పుట్టకపోయినా.. రక్తదానం చేసి ప్రాణాలు నిలబెడుతున్న ఈ స్నేహితుల బంధం చిరస్థాయిగా నిలిచిపోవాలి." కేవలం చదువుకే పరిమితం కాకుండా, మానవత్వాన్ని, సామాజిక బాధ్యతను చాటుకుంటున్న రుద్రవరం శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (2002-2007) పూర్వ విద్యార్థుల స్నేహం అందరికీ స్ఫూర్తిదాయకం. వారి సేవా కార్యక్రమాలు ఇలాగే నిరంతరం కొనసాగాలని 'నంది' పత్రిక ఆకాంక్షిస్తోంది...



"పాఠశాల స్థాయి నుంచి పీజీ వరకు.. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్, మీడియా రంగాల్లో ఇలా ఎన్నో దశల్లో ఎంతో మంది పెద్దలు, సీనియర్లు పరిచయమయ్యారు, స్నేహితులయ్యారు. కాలక్రమంలో ఆ బంధాలు కాస్త దూరమైనా, 2002-2007 బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు మాత్రం నా గుండెల్లో పదిలంగా ఉన్నారు. నన్ను నమ్మి, ఈ బ్యాచ్‌ను ముందుకు నడిపే వారిలో ఒకడిగా నిలబెట్టిన నా మిత్రుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. 'మెగా రక్తదాన శిబిరం' ఏర్పాటు చేయాలన్న నా సంకల్పానికి ఏమాత్రం అడ్డుచెప్పకుండా, వెన్నంటి నిలిచి విజయవంతం చేసిన ఈ గొప్ప స్నేహ బృందంలో నేను కూడా ఒకడిని కావడం నా అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నాను ." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!



"నేలపై కూర్చొని చదువుకున్న రోజుల నుంచి నేడు వేర్వేరు రంగాల్లో స్థిరపడే వరకు మా స్నేహం చెక్కుచెదరలేదు. స్నేహమంటే కలిసి నవ్వడమే కాదు, అవసరంలో అండగా నిలవడం కూడా! ఆ స్ఫూర్తితోనే మా 20022007 బ్యాచ్ ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం' చేపట్టాం. 'స్నేహం కోసం ఒక రోజు... సమాజం కోసం ఒక సేవ' అనే నినాదంతో, ఫ్రెండ్‌షిప్ డేను కేవలం వేడుకగానే కాకుండా సేవా దినోత్సవంగా జరుపుకుందాం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి జీవితాన్ని బహుమతిగా ఇద్దాం. హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!"

**సీమ నాగేంద్ర రెడ్డి, (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్)**



"రక్త సంబంధం లేకపోయినా మనల్ని మనలాగే ఇష్టపడే ఏకైక పవిత్ర బంధం స్నేహం. ప్రపంచమే వ్యతిరేకించినా వెన్నంటి నిలిచే 2002-2007 బ్యాచ్ మిత్రులు దొరకడం నా అదృష్టం. మనసు విప్పి మాట్లాడేందుకు ఒకరు చాలనుకుంటే, దేవుడు నాకు ఈ బ్యాచ్ మొత్తాన్ని బహుమతిగా ఇచ్చాడు. చిరుద్యోగినైన నాకు నా స్నేహితులు పంచే సంతోషమే అతిపెద్ద ఆస్తి. జీవితాంతం గుర్తుండిపోయే మా ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితోనే, రేపు మనమంతా కలిసి చేపడుతున్న 'మెగా రక్తదాన శిబిరం' వందశాతం విజయవంతం కావాలని ఆశిస్తున్నాను." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!

**డి. ఖాసిం, (సచివాలయ ఉద్యోగి)**



"18 సంవత్సరాల తర్వాత జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావడానికి... ప్రతి ఒక్క అమ్మాయి భర్తను, అత్తమామలను ఒప్పించి, మా బ్యాచ్ మిత్రులపై ఉన్న అపారమైన నమ్మకంతో మా కుటుంబ సభ్యులు మమ్మల్ని పంపించారు. వారి నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా, నా తోటి మిత్రులందరూ ప్రతి అమ్మాయిని ఒక సొంత తోబుట్టువులా ఎంతో గౌరవంగా చూసుకున్నారు. ఇప్పుడు నాకు నా సొంత బంధువుల కంటే కూడా, నాతో పాటు చదువుకున్న నా తోటి విద్యార్థులే అత్యంత ఆత్మీయులు అయిపోయారు. ఇంతటి గొప్ప విలువలు, రక్షణ భావం ఉన్న 2002-2007 బ్యాచ్‌లో నేను కూడా ఒక భాగమైనందుకు ఎంతో గర్వపడుతున్నాను." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!

**లక్ష్మీ పద్మజ (పూర్వ విద్యార్థిని)**



"స్నేహం జీవితాన్ని వెలిగించే అపురూప బంధం. రక్తసంబంధం లేకపోయినా ఆపదలో అండగా, ఆనందంలో తోడుగా నిలిచేవాడే నిజమైన మిత్రుడు. సోషల్ మీడియా యుగంలో వేలాది పరిచయాలున్నా, మనసు విప్పి మాట్లాడుకునే స్నేహితులు చాలా కొద్దిమందే ఉంటారు. మన విజయాల్లో చప్పట్లు కొడుతూనే, అపజయాల్లో ధైర్యం చెప్పి ముందుకు నడిపించే ఇలాంటి అమూల్యమైన బంధాలను కాపాడుకోవడం మన బాధ్యత. స్నేహమనేది కాలంతో మారని, దూరంతో తగ్గని... హృదయాలను శాశ్వతంగా కలిపే ఓ మధుర అనుభూతి. ఈ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా జీవిత ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతి మిత్రుడికి కృతజ్ఞతలు తెలుపుకుందాం." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!

**చిన్న నరసింహ, (జర్నలిస్ట్)**

"కులమతాలకు అతీతమైన ఏకైక బంధం స్నేహం. తోడబుట్టిన అన్నదమ్ములైనా ఏదో ఒకరోజు విడిపోతారేమో కానీ, ఎన్ని గొడవలు పడ్డా మళ్లీ తిరిగి కలిసేది స్నేహితులు మాత్రమే. మా 2002-2007 బ్యాచ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నేను ఎప్పటికీ వమ్ము చేయను. నా కష్టాన్ని గుర్తించి, ఏ విషయంలోనైనా నాకు ఓ కుటుంబంలా అండగా నిలుస్తున్న నా మిత్రుల వల్లే నాకు సమాజంలో మంచి పేరు వచ్చింది. నా బ్యాచ్ నాకు కొండంత బలం. ఈ మిత్రబృందానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ ఆత్మీయ బంధం నా చివరి ఊపిరి వరకు ఇలాగే సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!

**అనీల్ గఫూర్, (అనీల్ సప్లయర్స్).**





"స్నేహమంటే కలిసి చదవడం మాత్రమే కాదు.. కష్టాల్లో ఒకరి కన్నీటిని మరొకరు తుడుచుకుంటూ అండగా నిలవడం. మా 20022007 బ్యాచ్ తమ స్నేహాన్ని మాటల్లో కాకుండా చేతల్లో నిరూపించుకుంది. మిత్రులు ఆపదలో ఉన్నప్పుడు ఆర్థికంగా, మానసికంగా వెన్నంటి నిలిచిన మేము.. ఇప్పుడు అదే స్ఫూర్తితో 'ఒక చుక్క రక్తం.. ఒక ప్రాణానికి కొత్త జీవితం' అనే లక్ష్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముందుకొచ్చాం. స్నేహితుడికి ఆపదొస్తే మేముంటాం.. సమాజానికి అవసరమొచ్చినా ముందుండి సేవ చేస్తాం. 'స్నేహం మా బలం.. సేవ మా ధర్మం.. రక్తదానం మా బాధ్యత'. జీవితాంతం ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతాం." హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!

**డి. నాగ శేషు, (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్)**

# చాత్రోంకీ గూంజ్ విద్యార్థి గర్జన

## విద్యార్థుల హక్కులు- విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుంది యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం నాగ మధు యాదవ్

**కర్నూల్ సిటీ నందిపత్రిక** చాత్రోంకీ గూంజ్ విద్యార్థి గర్జన విద్యార్థుల హక్కులు, విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఏఐసీసీ సభ్యులు ఎం నాగ మధు యాదవ్ తెలియజేశారు. శనివారం డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగమధు యాదవ్ మాట్లాడుతూ దేశంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ పలు కీలక డిమాండ్లు చేశారు. దేశంలోని విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఐసీయూలో ఉంది. విద్యార్థుల భవిష్యత్తు, వారి ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చాలి. విద్యను వ్యాపారంగా కాకుండా ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కుగా గుర్తించాలి." అని అన్నారు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక్కటే పరిష్కారం కాదని, విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.నీట్ పరీక్షల వ్యవహారంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశ విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి నెట్టే విధానాలను నిలిపివేసి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను అత్యవసరంగా మెరుగుపరచాలని, పేద విద్యార్థులకు గౌరవప్రదమైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఎన్నికల హామీల మేరకు నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ భృతి అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై స్వతంత్ర విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై దేశ యువతకు సమాధానం చెప్పాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు చాత్రోంకీ గూంజ్ విద్యార్థి గర్జన ఉద్యమం నిరంతరం కొనసాగుతుంది" అని ఎం. నాగమధు యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ రాయల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిత్ రాయల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్, నంద్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కర్నూలు పట్టణ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అలీ ఖాన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముల్లా ఒసామా హుస్సేన్, నందికొట్కూరు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ షాజహాన్ బేగం, ఆలూరు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా ప్రపంచం స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవం

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 01 (నంది పత్రిక):** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సంఘపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ శ్రీనివాసులు, గైడ్ టీచర్ లక్ష్మి, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ రజిని కి గౌరవప్రదంగా స్కౌట్ స్కార్ఫును ధరింపజేసి ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ విశిష్టతను చాటి చెప్పారు. విద్యార్థులలో స్కౌట్ స్కార్ఫ్ సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వానికి ప్రతీక అని, విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం, సేవా తత్వం పెంపొందుతాయని, అలాగే స్కౌట్స్ మరియు గైడ్స్ ఉద్యమం విద్యార్థులలో సేవా దృక్పథం, బాధ్యత, దేశభక్తి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సేవే పరమో ధర్మః అనే భావంతో ప్రతి విద్యార్థి సమాజ సేవలో ముందుండి దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు మాస్టర్ శ్రీనివాసులు, గైడ్ టీచర్ లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను పత్తికొండలో ఏర్పాటు చెయ్యాలి

## కోసిగి సమీకృత హాస్టల్ మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలిలి ఏ ఐ యస్ యఫ్ - ఏఐవైఎఫ్

**కర్నూల్ సిటీ, నందిపత్రిక** పత్తికొండ నియోజకవర్గానికి కేటాయించడం మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను నియోజకవర్గ కేంద్రంలోని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న లు డిమాండ్ చేశారు శనివారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పత్తికొండ నియోజకవర్గ మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడం జరిగింది అయితే స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో కాకుండా మారుమూల ప్రాంతమైన తన సొంత గ్రామం కంబాలపాడుకు తరలించేందుకు పూనుకోవడాన్ని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ గా తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు నియోజకవర్గ కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహం లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను దూర ప్రాంతాలకు వెళ్లి చదివించుకోలేక ఇంటి దగ్గరే పెట్టుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయంపై ఆధారపడి కూలి పనులు చేసుకుంటూ నిత్యం కరువు కాటకాలకు గురవుతూ పొట్టకూటికోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతూ తమ పిల్లల చదువులను మధ్యలోనే ఆపేసుకుంటున్నారు. క్రిష్ణగిరి మండలం కంబాల పాడు లో ఇప్పటికే ఎస్సీ గురుకుల పాఠశాల, బీసీ గురుకుల పాఠశాల, హై స్కూల్, హాస్టల్ సదుపాయాలు అందుబాటులో ఉండగా, కొత్తగా మంజూరయ్యే మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను కూడా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తమ గ్రామానికి తరలించే ఆలోచనను విరమించుకోవాలి. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసినట్లయితే పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, ఆస్పరి, దేవనకొండ మండలాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను పత్తికొండలోనే ఏర్పాటు చేయాలని, అలా కాకుండా ఎమ్మెల్యే తన స్వార్థం కోసం వారి సొంత గ్రామానికి తరలిస్తే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ గా జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు అదేవిదంగా అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన, నిత్యం వలసలు వెళ్లే కోసిగి మండలంలో ఉన్న సమీకృత హాస్టలను అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు లేరనే సాకుతో హాస్టల్ మూసివేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఈ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్నామని బడాయి చెప్పుకునే రాష్ట్ర




విద్యాశాఖ మంత్రి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేసే విధంగా హాస్టలను మూసివేయడమేనా మీ అభివృద్ధి అని వారు ప్రశ్నించారు కోసిగి మండలంలో అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా హాస్టల్ వసతి కోసం ఏఐఎస్ఎఫ్ , పోరాటం చేయడమే కాకుండా అప్పటి ఏఐఎస్ఎఫ్ నాయకులు కేసులు, జైలుకు సైతం వెళ్లి 2012లో సొంత భవనాలతో సమీకృత హాస్టల్లో సాధించుకోవడం జరిగిందని అయితే ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యం వల్ల 75 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని తప్పుడు రికార్డులతో హాస్టల్ మూసి వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ ఆలోచన విరమించకపోతే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ గా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని దానికి జిల్లా అధికారుల బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు అభి, నాగరాజు నగరనాయకులు కాసిం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లా మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి:

## సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్



**జూపాడుబంగ్లా, ఆగస్టు: 1 (నంది పత్రిక )** జూపాడుబంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గ్రామానికిచెందిన కౌలు రైతు రవీంద్ర 5 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట వర్షాభావంతో పూర్తిగా దెబ్బతిన్నది. చేతికి వచ్చే దశలో ఉన్న పంట ఎండిపోవడంతో చివరకు ట్రాక్టర్‌తో దున్నవలసి వచ్చినదని తెలిపారు. ఈ సందర్భంగా పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడారు ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం కారణంగా జూపాడుబంగ్లా మండలంలోని రైతులు సాగు చేసిన మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, మినుము, కంది తదితర పంటలు నష్టపోయాయని తెలిపారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో రైతులు, కౌలు రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్‌తో సంబంధం లేకుండా ఎకరాకు రూ.40 వేల పరిహారం ఇవ్వాలని, రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లు దాటిన కౌలు రైతులకు నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కార్యదర్శి ఈ. నరసింహుడు, నందికొట్కూరు మండల కార్యదర్శి సామన్న, పగిడ్యాల మండల కార్యదర్శి గుంపుల త్యాగరాజు, కౌలు రైతు రవీంద్ర, మనోహర్, శరత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** సంక్షేమంలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదలకు అత్యధిక పెన్షన్ ఇస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు లోకేష్ లకే దక్కుతుందని కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. 42వ డివిజన్ పరిధిలోని సూరయ్యకట్ట లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛను ఎవరు అందిస్తున్నారని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడగగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంపై పది లక్షల కోట్లు అప్పు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి వెళ్ళినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ అమలు చేసి ఇచ్చిన మాటను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటున్నదని ఆయన చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిడిపి ఇంచార్జ్ జేబి శ్రీనివాస్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్ లో 18వేల రెండు వందల మందికి 8 కోట్లా 9 లక్షలా 27 వేలు ప్రతి నెలా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు.



# మొక్కజొన్న పంటలో పొలంబడి.



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 01 (నంది పత్రిక):** మండలంలోని మందలూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రుద్రవరం మండలంలో ఈ ఖరీఫ్ సీజన్ సంబంధించి మందలూరు గ్రామంలో మొక్కజొన్న పంటను పొలంబడి కింద ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా రైతులతో సమావేశమై పొలంబడి కార్యక్రమంలో జరిగే యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. పొలంబడిలో రైతును శాస్త్రవేత్తగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పంట విత్తనం నాటినప్పటి నుంచి పంట కోత వరకు రైతులకు మెలకువలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పొలంబడికార్యక్రమంలో మేలైన రకాల ఎంపిక విత్తన శుద్ధి కలుపు నివారణ చర్యలు నీటి యాజమాన్యం సస్యరక్షణ పద్ధతులు జీవ నియంత్రణ పద్ధతులు మొదలగు వాటి గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రమాదేవి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి సేవా సంవత్సరం పూర్తి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



**కాశినాయన, ఆగస్ట్ 01 (నంది పత్రిక)**మండల విద్యాధికారి సేవలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, మండల విద్యాధికారి సేవలో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యాభివృద్ధికి మరెన్నో సంవత్సరాలు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్త జన సందోహంతో కిక్కిరిసిన శ్రీ మద్దులేటి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం.



**బేతంచెర్ల ఆగస్టు 01 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు కొలువై ఉన్న శ్రీ మద్దులేటి నరసింహ స్వామి మరియు శ్రీ మహాలక్ష్మి అమ్మ వార్లను దర్శించు కొనుటకు వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి,వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ మద్దులేటి స్వామి దేవస్థాన పరిసరాలు, భక్త జన సందోహంతో కిక్కిరిసి పోయాయి. మద్దులేటి స్వామి గోవిందా! గోవిందా!. అంటూ, భక్తుల నినాదాలతో,ఆలయ పరిసరాలు,కొండ కోణలు గోవింద నామ స్మరణంతో మార్మోగాయి.ఇందులో భాగంగా శనివారం నాడు నెల్లూరుకు చెందిన అవుకు శ్రీకాంత్,వారి తండ్రి జ్ఞాపకార్థం ఒక లక్ష నూట పదహారు (1,00,116) రూపాయలును, అలాగే కర్నూలుకు చెందిన గుర్రం చిన్న మద్దిలేటీ కుమారుడు గుర్రం చిన్నస్వామి యాభై వేలు (50,000) రూపాయలును, శ్రీ స్వామి వారి నిత్య అన్న దానమునకు విరాళాంగా,ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులుకు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా,దేవస్థానం సిబ్బంది పర్యవేక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులందరికీ, ఆలయ పురోహితులు, శ్రీ స్వామి అమ్మ వార్ల కృపకు పాత్రులు కాగలుగు తారని, తీర్థ ప్రసాదములు అందజేస్తూ,భక్తులను ఆశీర్వదించారు.



# సింగవరంలో పోలీసుల అవగాహన సదస్సు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 1:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో ఎస్సై జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సును నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలను గురించి ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలని సూచించారు. హెల్మెట్ వాడకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు జరిగే అనర్ధాలను, ఇబ్బందులను గురించి ఎస్ఐ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తల్లి పాల వారోత్సవాలు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ :-పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యానికి బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అదనపు ఆహారం లేదా నీరు అవసరం లేదని సూచించారు.తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువుకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ తో పాటు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా కె. చిట్టి నరసమ్మ , వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# నల్లమల్ల ఘాట్లో రోడ్డు ప్రమాదం







**మహానంది, ఆగస్టు 01 (నంది పత్రిక):-** నంద్యాల - గిద్దలూరు రహదారి పచ్చర్ల సమీపంలోని నల్లమల్ల ఘాట్ రోడ్డులో ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం మార్కాపురం డిపోకు చెందిన బస్సు నంద్యాలకు వస్తుండగా.. నంద్యాల నుంచి గిద్దలూరు కు వెళ్తున్న హెచ్పి గ్యాస్ లోడుతో వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ తో పాటు పలువురు ప్రయాణికు గాయాలైనట్లు ప్రయాణికులు తెలిపారు.ఈ ఘటనతో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా సహస్ర ఘటాభిషేకం





## పూర్ణాహుతితో ముగిసిన వరుణ యాగాలు

**మహానంది ఆగస్టు 01 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో వర్షాలు బాగా కురవాలని వరుణ దేవుని కరుణ కటాక్షాల కోసం సహస్ర ఘటాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు.మూడవరోజు శనివారం శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను రుద్రగుండం కోనేరు వద్ద కొలువుదీర్చి ఆలయ వేదపండితులు,అర్చకులు ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశార్చనలు, ఘటాలంకారములు,ఘటావాహనపూజ,వరుణ యాగపూర్ణాహుతి, అనంతరం చతుర్వేద వరుణ మంత్ర పూర్వకముగా శ్రీ మహానందీశ్వర స్వామివారి మూలమూర్తికి సహస్ర ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు.అనంతరం కంకణవిసర్జన చేశారు.ప్రజలు అధిక సంఖ్యలో సహస్ర ఘటాభిషేకంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల తొలగి వర్షాలు బాగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని మూడు రోజులపాటు వరుణ యాగం పూజలు నిర్వహించినట్లు తెలిపారు.వరుణ యాగం పూజలు చేసిన రెండు రోజులు మహానందితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వర్షాలు బాగా కురవడం స్వామివారి కరుణ కటాక్షాలు మన అందరిపై ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# రూ.804 కోట్లతో కడపకు సమగ్ర రూపకల్పన..!



## కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## తాగునీటి నుంచి సీవరేజ్ వరకు.. రహదారుల నుంచి చెరువుల పునరుద్ధరణ వరకు సమగ్ర అభివృద్ధి

## నగరాన్ని 'స్వచ్ఛ స్వర్ణ నగరం'గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## నాణ్యత, పారదర్శకత, ప్రజాసేవలో రాజీ పడొద్దని అధికారులకు ఆదేశాలు

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రూ.804 కోట్లతో కడప నగర రూపురేఖలు మారనున్నాయని.. ప్రతి రూపాయి ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చేలా అభివృద్ధి పనులు చేపట్టాలని.. కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శనివారం కడప నగరపాలక సంస్థ బోర్డు మీటింగ్ హాలులో.. ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధ్యక్షతన కేఎంసీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను సమీక్షించి ఆమోదం తెలుపడంతో పాటు, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కడప నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే దిశగా నగరపాలక సంస్థ కీలక అడుగు వేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం రూ.804.62 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కడప నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదం లభించడం జరిగిందన్నారు.నగరంలో తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, సీసీ రహదారులు, డ్రైనేజీ, చెరువుల పునరుద్ధరణ, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, పన్నుల వసూళ్ళు, పచ్చదనం, ప్రజా భద్రత వంటి ప్రతి అంశంలో నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రూ.804.62 కోట్లతో నగర సమగ్ర అభివృద్ధి కోసం ప్రతిపాదించి.. ఆమోదం పొందిన అభివృద్ధి పనుల వివరాలను తెలిపారు. అమృత్–2.0 పథకం కింద తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతానికి రూ.592.23 కోట్లు

సీవరేజ్, సెప్టేజ్ నిర్వహణ వ్యవస్థ అభివృద్ధికి రూ.70.82 కోట్లు

పుట్లంపల్లి, దేవుని కడప చెరువుల పునరుద్ధరణకు రూ.83.45 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రహదారులు, డ్రైన్లు, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ పనులకు రూ.25.87 కోట్లు నగరపాలక సంస్థ సాధారణ నిధులతో సీసీ రహదారులు, డ్రైనేజీ పనులకు రూ.32.25 కోట్లుమొత్తంగా రూ.804.62 కోట్లతో నగర మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

**పారిశుధ్య కార్మికులకు వేతనాల పెంపు..** నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న 439 మంది పబ్లిక్ హెల్త్ కార్మికుల రోజువారీ వేతనాన్ని రూ.400 నుంచి రూ.500కు పెంచాలని సమావేశంలో నిర్ణయించారు. దీంతో వారి నెలవారీ ఆదాయం రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పెరగనుంది. ఎఫ్ఆర్ఎస్ నమోదు లేకుండా ఎటువంటి చెల్లింపులు చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

**అక్రమ నిర్మాణాలపై రాజీ లేదు..**

నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన అనుమతుల మంజూరులో రాజకీయ జోక్యానికి తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పట్టణాభివృద్ధి శాఖ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పెంచేలా పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, బిల్డర్లకు త్వరలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి నిబంధనలపై స్పష్టత కల్పించాలని ఆదేశించారు.

**పన్నుల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ..**

నగరపాలక సంస్థ ఆర్థిక బలోపేతానికి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. బకాయిలు చెల్లించని వారి వివరాలు సేకరించి ప్రత్యేక కార్యాచరణతో వసూళ్లు చేపట్టాలని, ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

**పారిశుధ్యం, పచ్చదనం, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి....**

నగరంలో నిరంతర తాగునీటి సరఫరా, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన సీసీ రహదారులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నగర సుందరీకరణలో భాగంగా పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రజల భద్రత కోసం ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలని చెప్పారు. 'స్వచ్ఛ స్వర్ణ నగరం'గా కడపకు గుర్తింపు తీసుకురావాలి.. కడప నగరపాలక సంస్థ సేవలు, పరిశుభ్రత, పచ్చదనం, పట్టణ ప్రణాళిక అమలులో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్, కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. చెరుకూరి శ్రీధర్ స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డా. పి. భవాని ప్రసాద్, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్.ఈ. చెన్నకేశవ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఎల్లంపల్లి

## సందర్శకులను అనుమతించని అధికారులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హాజీపూర్ మండలంలోని గుడిపేట సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు అందాలను వీక్షించి ఆనందించాలనుకునే సందర్శకులకు మాత్రం నిరాశే ఎదురవుతోంది. గేట్ల ఎత్తివేత నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో గుడిపేట చేపల మార్కెట్ వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించడంలేదు. దీంతో ప్రాజెక్టు చూసేందుకు వచ్చిన సందర్శకులు అసహనంతో వెనుదిరిగిపోతున్నారు. దీంతో స్థానికులు పర్యాటకులు పోలీసులు, నీటిపారుదల శాఖల తీరుపై మండిపడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం అవతలి వైపున ఉన్న పెద్దపల్లి జిల్లాకు చిన్న వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడంతో ఈ మార్గం ద్వారా ప్రతి రోజు వందలాది మంది ప్రయాణిస్తున్నారు. రామగుండంలోని ఎన్టీపీసీకి విధులకు హాజరయ్యే ఉద్యోగులు కూడా ఈ మార్గాన్నే

ఎక్కువగా వినిగియోస్తుంటారు. పెద్దపల్లి జిల్లాలో పనిచేసే కూలీలు, ఇతర కార్మికులు సైతం నిత్యం ఈ ప్రాజెక్టు మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. పాలవ్యాపారులు కూడా ప్రతిరోజు పదుల సంఖ్యలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి ఈమార్గం ద్వారానే వెళ్తుంటారు. ప్రస్తుతం ప్రాజెక్టు పైకి వెళ్లేందుకు ఆంక్షలు విధించడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# త్రాగునీటిని పొదుపుగా వినియోగించండి...!

## నగర ప్రజలకు కేఎంసి ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజ్ఞప్తి




**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** పెన్నా నదిలో అడుగంటిన నీటి స్థాయిలు.. కడప నగరంపై తీవ్ర ప్రభావం చూపుతోందని.. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నగర ప్రజలందరూ త్రాగునీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని కడప నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జలవనరుల శాఖ అధికారులు జూలై 31న మైలవరం జలాశయం నుంచి 200 క్యూసెక్కుల నీటిని పెన్నా నదిలోకి విడుదల చేసినప్పటికీ, ఆ నీరు కడప నగరానికి చేరుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల అప్పటి వరకు త్రాగునీటి వినియోగంలో ప్రజలు మితంగా వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితిలో కూడా నగరంలో రోజు మార్చి రోజు యథావిధిగా త్రాగునీటి సరఫరా కొనసాగుతుందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని సరఫరా సమయాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి యజమాని అవసరమైన మేరకే నీటిని వినియోగించి, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. త్రాగునీటితో వాహనాలు కడగడం, ఇళ్ల ప్రాంగణాలను శుభ్రం చేయడం, తోటలకు వృధాగా పోయడం వంటి అవసరం లేని వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగిస్తే నగరంలోని చివరి ప్రాంతాల వరకు త్రాగునీరు సమానంగా అందే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక బాధ్యతతో నీటిని సంరక్షించి అందరికీ త్రాగునీరు అందేలా సహకరించాలని నగర ప్రజలకు కేఎంసి ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఎస్సీ లబ్ధిదారులకు భూ పట్టాలు.. ఆగస్టు 15కు సర్వం సిద్ధం



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి ఆగస్టు 01** ఖాజీపేట మండలం చమ్మలపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా హరిజన కార్పొరేషన్ (జహెచ్ ) భూములకు సంబంధించిన పట్టాలను ఆగస్టుఎస్సీ లబ్ధిదారులకు భూ పట్టాలు.. ఆగస్టు 15కు సర్వం సిద్ధం 15న అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం వేగంగా ఏర్పాట్లు చేపడుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూముల క్షేత్రస్థాయి పరిశీలన, సర్వే, హద్దుల నిర్ధారణ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు చమ్మలపల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ఆర్డీవో మురళీకృష్ణ, కాజీపేట తహసీల్దార్ క్రాంతి కుమార్, డివిజనల్ సర్వే అధికారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్, వీఆర్వో ఓబులేసు తదితరులు భూములను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు సహకారం అందించారు. అలాగే చమ్మలపల్లె మాజీ సర్పంచ్ రెడ్డెం వెంకటరామిరెడ్డి, ములపాకు మాజీ సర్పంచ్ బొక్కన సుబ్బరాయుడు ఏర్పాట్లను పరిశీలించారు. ఆగస్టు 15న అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు జెడ్హెచ్సీ భూ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించింది.

# టిడిపి ఇంటింటి కార్యక్రమం

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప ఆగస్టు 1** కడప నగరంలోని 48వ డివిజన్ చౌటపల్లి లో నిర్వహించిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం డివిజన్ ఇంచార్జి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికీ గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వీరారెడ్డి, సుబ్బరాయుడు, ఓబయ్య, సుధాకర్, వీరారెడ్డి, చిట్ట శివారెడ్డి, మన్సూర్ అలీఖాన్, రెడ్డి యాదవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం.. ఎమ్మెల్యే మాధవరెడ్డి....



**ఆగస్టు ఒకటి, నంది ప్రతినిధి, వైఎస్ఆర్ జిల్లా కడప.** కడప నగరంలోని 5వ డివిజన్ అశోక్ నగర్ మెయిన్ రోడ్ లో నిర్వహించిన ఇంటింటి తెలుగుదేశం పార్టీ మరియు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్ప మాధవి రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరకులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రతను అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. పింఛన్లు ప్రతి ఇంటికి గౌరవప్రదంగా చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించిన శ్రీమతి మాధవి రెడ్డి వారి యోగక్షేమాలని అడిగి తెలుసుకుని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రధాని ఏమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మున్సూర్ అలీ ఖాన్, బండి ప్రసాద్, లక్ష్మీనారాయణ, మనోజ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, బుర్రి రెడ్డయ్య యాదవ్, బోనం సిలాస్,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఈ యేడు తిరుమలలో రెండు బ్రహ్మోత్సవాలు

తిరుమలలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింప చేయనున్నాయి. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించ నున్నారు. సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. ఈ మేరకు టిటిడి భారీగా ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 15న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం ఉంటుంది. 16న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం ఉంటుంది.

## బాధితులను కాకుండా నిందితులను పరా మర్శిస్తున్న గొడ్డలి పార్టీ నాయకుడు జగన్ రెడ్డి

### కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి , సిదిరీ అప్పలరాజు కుమారుడు (18 సంవత్సరాల వయస్సు), దానయ్యను యాక్సిడెంట్ చేసిన ఘటనలో , చనిపోయిన దానయ్య కుటుంబాన్ని పరామర్శించడం పోయి, నిందితుడి కుటుంబాన్ని పరామర్శించడం రాష్ట్ర చరిత్రలో అత్యంత విచారకరమైన పరిణామంగా భావించబడుతోంది. ఒక మాజీ ముఖ్యమంత్రిగా మీరు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ఉండగా, నిందితుడి కుటుంబాన్ని పరామర్శించడం ప్రజలను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది.మీ పార్టీకి చెందిన వ్యక్తి తప్పు చేసిన సందర్భంలోనూ, బాధిత కుటుంబానికి అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఉంటే, రాజకీయాలకు అతీతంగా ప్రజల నుండి మీకు ప్రశంసలు లభించేవి. అయితే, అలాంటి బాధ్యతాయుతమైన వైఖరి మీరు ప్రదర్శించలేదని స్పష్టమవుతోంది.18 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తిని "చిన్న పిల్లవాడు"గా సమర్థిస్తూ, 45 సంవత్సరాల వ్యక్తి ప్రాణానికి విలువ లేదన్న భావన కలిగేలా వ్యాఖ్యానించడం అత్యంత బాధాకరం. సమాజానికి మీరు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారో ప్రశ్నార్థకంగా మారింది. ఒక మనిషి ప్రాణానికి వయస్సు ఆధారంగా విలువ నిర్ణయించబడదు.మీ వ్యాఖ్యలను పరిశీలిస్తే ప్రజాస్వామ్య విలువలు, బాధ్యతాయుత రాజకీయాలపై మీ అవగాహనపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి వైఖరిని మీ పార్టీ నాయకులు సమర్థించడం కూడా దురదృష్టకరం. భవిష్యత్తులో ఇలాంటి ఆలోచనలతో రాష్ట్రానికి నాయకత్వం వహిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది.మేము ఈరోజు బాధితుడు దానయ్య కుటుంబానికి అండగా నిలుస్తున్నాము. తెలుగుదేశం పార్టీ, అలాగే కూటమి ప్రభుత్వం కూడా వారికి మద్దతుగా ఉంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. దానయ్య భార్య వ్యక్తం చేసిన ఆవేదనను ప్రతి ఒక్కరూ గమనించాలి. ఆయన మరణ సమయంలో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని వారు కన్నీటి పర్యంతమై తెలియజేశారు. అలాంటి బాధిత కుటుంబాన్ని పరామర్శించాల్సిన స్థితిలో, నిందితుడి కుటుంబాన్ని పరామర్శించడం ప్రజలే తీర్పు చెప్పాల్సిన అంశంగా మారింది. ఈ విషయాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము.

## సంచార వైద్యానికి తూట్లు

### కొన్ని మాసాలుగా సంచార వైద్యానికి హాజరుకాని వైద్యాధికారి

### వైద్యాధికారి లేకుండానే వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది.

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 01 (నంది పత్రిక):** రుద్రవరం మారుమూల ప్రాంత ప్రజలకు తక్షణ వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలను వెచ్చించి చంద్రన్న సంచార వైద్య సేవలను అందిస్తుంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ వైద్య అధికారులు గ్రామాలకు వెళ్లి సంచార వైద్య సేవలను అందించాల్సి ఉంది ఇందుకు విరుద్ధంగా వైద్యాధికారులు కేవలం 104 సిబ్బంది తో పాటు కిందిస్థాయి వైద్య సిబ్బందితోనే ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నారు. మండలంలోని పెద్ద కంబాలూరు గ్రామంలో చంద్రన్న సంచార వైద్య సేవలో భాగంగా శనివారం గ్రామస్తులకు వైద్య సేవలను అందించాలని జాబితాలో ప్రకారం వైద్య సేవలను అందించారు. ప్రస్తుతం గ్రామాలలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులు వైద్యాధికారుల చేత తమకు వైద్య సేవలను చేయించుకోవాలన్న ఆశతో అక్కడికి వెళ్లారు. అక్కడ వైద్యాధికారి లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో అందుబాటులో ఉన్న కిందిస్తాయి వైద్యాధికారుల చేత వైద్య సేవలను చూపించుకోని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం సీజనల్ లో ప్రబలుతున్న వ్యాధులను మారుమూల గ్రామీణ ప్రజలకు సంచార వైద్య సేవలను అందించడంలో వైద్యాధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే గ్రామంలో సంచార వైద్య సేవలను గ్రామస్తులకు అందించాల్సిన వైద్యాధికారి గత కొన్ని మాసాలుగా హాజరు కావడంలేదని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల లోని పేద ప్రజలకు సజావుగా వైద్యాధికారుల సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తల్లి ముర్రుపాలే-- శిశువుకు తొలి సహజ టీకా...



**జూపాడుబంగ్లా, ఆగస్టు:1: (నంది పత్రిక)** మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవం నిర్వహించారు.

**ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ** తల్లిపాలు తల్లిబిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత, భద్రతను పెంచే అమూల్యమైన బంధమని,పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం నవజాత శిశువుకు ఉత్తమమైన జీవిత ప్రారంభమని,శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు తల్లిపాలలో సహజంగానే ఉంటాయన్నారు.తల్లిపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటువ్యాధుల నుండి రక్షిస్తాయని,తల్లిపాలు ఎప్పుడూ పరిశుభ్రంగా, సరైన ఉష్ణోగ్రతలో, కలుషితం కాకుండా సిద్ధంగా ఉంటాయని తెలియజేశారు.డయేరియా, న్యుమోనియా, చెవి ఇన్‌ఫెక్షన్లు, అలర్జీలు వంటి వ్యాధుల ప్రమాదాన్ని తల్లి పాలు తగ్గిస్తాయి.పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలు శిశువుకు తొలి సహజ టీకా లాంటివన్నారు.తల్లిపాలు తాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ వికాసం మెరుగ్గా ఉంటుందని బాలింతలకు, గర్భిణి మహిళలకు అంగన్వాడి సెంటర్లో వచ్చిన మహిళలకు తెలిపారు.అనంతరం టీచర్ మాట్లాడుతూ మొదటి 6 నెలలు నీరు కూడా ఇవ్వకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం అత్యంత అవసరమని,మెదడు, శరీర ఎదుగుదల, తెలివితేటలు, జ్ఞాపకశక్తి అభివృద్ధికి తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తల్లిపాలు శిశువులో దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిస్తాయన్నారు.ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ, సంపూర్ణ, ఉచిత పోషకాహారం తల్లిపాలే. అని ఆమె పేర్కొన్నారు.తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, ఊబకాయం మరియు కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త , బాలింతలు, గర్భవతులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## బి కోడూరు,వెంగళరెడ్డిపేటలలో ఇంటింటా ప్రచారం





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 1:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంపు చేసిందని బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి పేర్కొన్నారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమల్లకుంట చెంచుగూడెంలో శనివారం గిరిజనులకు పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు అధికారులు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను గిరిజన వృద్ధులు తమ ఆర్థిక అవసరాలకు వినియోగించుకోవాలని లింగారెడ్డి సూచించారు.

వెంగల్ రెడ్డి పేట, బి కోడూరు గ్రామాలలో ఇంటింటా ప్రచారం మండల పరిధిలో ఉన్న వెంగళ్రెడ్డిపేట, బి కోడూరు గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జి లింగారెడ్డి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి మహిళలకు కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు రోజుల్లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో గ్రామాలలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని లింగారెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, సమస్యలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించుకుంటామని లింగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొండమాల చలమయ్య, బాలుడు, వెంగల్ రెడ్డి పేట గ్రామానికి చెందిన రామకృష్ణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే పిల్లలకు మెరుగైన ఆరోగ్యం.

### -ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ.




**బేతంచెర్ల ఆగష్టు 01 ( నందిపత్రిక ).** పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే చంటి బిడ్డలకు మెరుగైన ఆరోగ్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ అన్నారు. ఆగస్టు నెల ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, బేతంచర్ల మండలంలోని బుగ్గాని పల్లె 1, 2 అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు జి షేభ రాణి, సరస్వతి ఆధ్వర్యంలో శనివారం నాడు తల్లిపాలు,బిడ్డ ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాదమ్మ మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి ముర్రుపాలు త్రాపించాలి. అలాగే ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించడం వలన, బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు కొద్దికొద్దిగా ఆహారం తినిపించడం అలవాటు చేయాలి. అంతే కాకుండా బిడ్డ అనారోగ్యంగా ఎదుగుతుంటే తప్పనిసరిగా స్థానిక అంగన్వాడి సెంటర్ లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి సూచనలు సలహాలు పాటించాలని అన్నారు. అనవసరమైన సొంత ఆలోచనలతో పిల్లల ఆరోగ్యం పై అశ్రద్ధ వహించడం సరైంది కాదని ఆమె అన్నారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులను, అంగన్వాడి సెంటర్ కు పంపించి, అంగన్వాడి సెంటర్లో అందిస్తున్న పౌష్టికరమైన ఆహారం మరియు ఆట పాటలతో కూడిన విద్యను అభ్యసించడానికి తల్లులు ప్రత్యేక చొరవ చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు భూలక్ష్మి,సరోజ,చిన్నారుల తల్లులు భువనేశ్వరి,పర్వీన్, ప్రమీల,సరిత,హేమలత, ఈశ్వరమ్మ,శిరీష,కోకిల,విజయలక్ష్మి, లీలావతి, సుప్రియ,ముబీనా,వసుధ తదితరులు పాల్గొన్నారు.



## ఎలినో ప్రభావం తో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బ్యాంకు ల్లో రైతుల రుణాలను మాఫీ చెయ్యాలి

### నష్టపోయిన రైతాంగానికి ఎకరానికియాభై వేలు ఇవ్వాలి

### కోడుమూరు లో పంట పరిశీలించిన సిపిఐ, రైతుసంఘం బృందం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వర్షాభావ పరిస్థితులు వల్ల ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తయిన ఇప్పటికీ సరైన వర్షాలు కురవక వేసిన పంటలన్నీ నష్టపోయి తీవ్రమైన ఆందోళన నిరాశలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు వేసిన పంటల పొలాలని పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో నాలుగు బృందాలుగా ఏర్పడి చేపట్టినటువంటి శనివారం జీపు జాత కోడుమూరులో పంటలు పొలాలను పరిశీలించడం జరిగింది. గొల్ల కుంటేమ్మోళ్ల గిడ్డయ్య పత్తి పంటను ఈ జాతకు నాయకత్వం పరిశీలించారు. ఈ జాతకు నాయకత్వం వహిస్తున్నటువంటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా లేక జూన్ నెల మొదటి వారంలో అరకోర వర్షాలకే నాటినటువంటి పత్తి కంది వేరుశనగ సజ్జ జొన్న పంటలన్నీ ఎదుగుదల లేక ఎటువంటి దిగుబడి ఇచ్చే పరిస్థితి లేక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతులు పంట పొలాలను దున్నేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. సరైన వర్షాలు కురిసి ఉంటే 40 రోజులు దాటిపోయిన పంటలు ఈపాటికి పూత కాయ దశలో ఉండాల్సిన పరిస్థితి ఉంటే నేడు ఎక్కడా చెట్టు ఎదుగుదలే లేదని అందువల్ల రైతులు పంటలు పెట్టుబడులకు గాను ఎకరానికి 50వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టడం జరిగిందని ఇప్పుడు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి కనబడడం లేదని రైతులను ఆదుకోవడానికి తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరుగుతుందని, కానీ అందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 99 పైసలకే ఎకరా ప్రకారంగా వేల ఎకరాలను ప్రైవేటు కార్పొరేటు శక్తులకు అందించడం జరుగుతుందని రైతులు ఆదుకునేటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏ కోశానా లేదని రామాంజనేయులు విమర్శించారు. కార్పొరేట్ జపం చేస్తూ టెక్నాలజీ పేరు చెబుతూ కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రైట్ఆఫ్ చేసే ప్రభుత్వం బ్యాంకుల్లో రైతులు తీసుకున్నటువంటి అప్పులను ఎందుకు మాఫీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే బ్యాంకుల్లో రైతులు తీసుకున్నటువంటి అప్పులన్నీ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు ఫ్రీగా ఇన్సూరెన్స్ చేసేవారని ఈ సంవత్సరం రైతులు క్యూలో నిలబడి రోజులు తరబడి వేచి ఉండిపత్తికి 2000 రూపాయలు ఇన్సూరెన్స్ గా రైతు చెల్లించాల్సి వస్తుందని

మిగతా పంటలకు వందల రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది ఇప్పుడు ఉన్న పరిస్థితులు లో రైతులు ఇన్సూరెన్సు చెల్లించే పరిస్థితి లేదు అందుకని

ప్రభుత్వం ఫ్రీ గా ఇన్సూరెన్సు చేసి రైతులకు డబ్బులు తిరిగి ఇవ్వాలని కే. జగన్నాథం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్, సిపిఐ నాయకులు శివశంకర్ గౌడ్, దున్నపోతుల నాగరాజు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాముడు, ఏపీ రైతు సంఘము మండల కార్యదర్శి గొల్ల రాజు,పోష రాజు,ప్రభాకర్, అశోక్, వీరాస్వామి యాదవ్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆచారి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, గొల్ల రంగడు,హమాలీ సంఘం నాయకులు బజారి, విశ్వనాథ్, ఏ ఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రంగస్వామి, ఏపీ మహిళా సంఘం నాయకులు సులోచమ్మ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# భవన వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిద్దాం

**నిర్మాణ వ్యర్థాలను రీసైక్లింగ్‌తో వనరులుగా మలచాలి**

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**నిర్మాణ వ్యర్థాలు.. విలువైన వనరులు**

**ఆస్కి సెంటర్ డైరెక్టర్ డా. బి. జానర్ధన్ రెడ్డి**

**కర్నూలు సిటీ నంది పత్రిక** పట్టణాల్లో వేగంగా పెరుగుతున్న నిర్మాణ కార్యకలాపాల నేపథ్యంలో భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను (సి & డి వ్యర్థాలు) శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారానే పరిశుభ్రమైన, కాలుష్యరహిత నగరాలను నిర్మించవచ్చని రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) సెంటర్ డైరెక్టర్ డా. బి. జానర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కర్నూలు నగరపాలక సంస్థ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) సంయుక్త ఆధ్వర్యంలో "నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ"పై కమిషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఎల్‌టీపీలు, మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులు, టౌన్ ప్లానింగ్, అమెనిటీస్, శానిటేషన్ కార్యదర్శులకు ఒకరోజు నాయకత్వ శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డా. బి. జానర్ధన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2025ను సమర్థవంతంగా అమలు చేయాలంటే మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, అకౌంట్స్, ప్రొక్యూర్‌మెంట్ తదితర విభాగాల మధ్య సమన్వయం అత్యంత అవసరమన్నారు. పట్టణాల్లో పెరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలతో పాటు నిర్మాణ వ్యర్థాల పరిమాణం కూడా గణనీయంగా పెరుగుతోందని, వీటిని శాస్త్రీయంగా నిర్వహించడంలో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత వల్ల ఉత్పత్తి అయ్యే కాంక్రీట్, ఇటుకలు, ఇసుక, రాళ్లు, ఇనుము, ఇతర శిథిలాలను రోడ్లు, కాల్వలు, చెరువులు, ఖాళీ స్థలాల్లో వేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఇటువంటి వ్యర్థాలను మూలం వద్దనే వేరు చేసి, శాస్త్రీయంగా సేకరించి, రవాణా చేసి, ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి రీసైక్లింగ్ చేయడం ద్వారా తిరిగి నిర్మాణ రంగంలో వినియోగించవచ్చన్నారు. ఈ విధానం సహజ వనరుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే సర్క్యులర్ ఎకానమీకి దోహదపడుతుందని వివరించారు. నిర్మాణ వ్యర్థాల నిర్వహణలో ప్రజలు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఇంజినీర్లు, మున్సిపల్ అధికారులు సమాన బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ నిర్మాణ వ్యర్థాలను వేయకుండా నగరపాలక సంస్థ సూచించిన విధానాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు నగర పరిశుభ్రతను కాపాడుకోవచ్చని, భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. నగరంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు, నిర్మాణదారులు నగరపాలక సంస్థ నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యర్థాల శాస్త్రీయ సేకరణ, రవాణా, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ వ్యవస్థలను మరింత బలోపేతం




చేసి పరిశుభ్రమైన, పర్యావరణహిత కర్నూలు నగర నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ శిక్షణలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2025, సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల సేకరణ, రవాణా, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ సాంకేతికతలు, నగర స్థాయి అమలు వ్యూహాలు, ఆర్థిక నిర్వహణ, ఉత్తమ విధానాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలవుతున్న విజయవంతమైన నమూనాలను వివరించి, వాటిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆస్కి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అంకూర్ పరాషర్, జీహెచ్ఎంసీ రిటైర్డ్ ఎస్ఈ కోటేశ్వరరావు, పాలసీ అండ్ స్ట్రాటజీ నిపుణుడు శ్యాం రాథోడ్, రాష్ట్ర సహాయ వనరుల కేంద్రం (ఎస్ఎస్ఆర్‌సీ) డైరెక్టర్ రఘు బెజవాడ, రెండో పోలీస్ పటాలం అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, నగరపాలక సూపరింటెండింగ్ ఇంజినీర్ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఏసీపీ నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల ఎస్సీ కాలనీ లో ఇంటింటికి తెలుగుదేశం

**బూత్ కన్వీనర్ గిత్తల రాజు ఆధ్వర్యంలో విశేష స్పందన.**



**శిరివెళ్ల( నంది పత్రిక):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శిరివెళ్ల మండల కేంద్రము లోని ఎస్సీ కాలనీలో గిత్తల రాజు అధ్యక్షతన శనివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. గిత్తల రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రముఖులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గత రెండేళ్ల కాలంలో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారు చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. బూత్ లో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బూత్ ఇన్చార్జి గిత్తల రాజు, పల్లె కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో కాలనీ పసుపు భయంగా మారింది ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ సూర రామ టిడిపి యువ నేత బీసీ ఫిదా హుస్సేన్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ ప్రోగ్రాం



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారు ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు ప్రియతమ గౌరవనీయులైన అఖిలమ్మ గారి ఆదేశాలతో ఈరోజు డోర్ టు డోర్ క్యాంపెయిన్ 5 రోజు లో భాగంగా 71 బూత్ పరిధిలో కూటమి ప్రభుత్వం సంక్షేమం విజయాలు రెండేళ్ల నమ్మకం అభివృద్ధి కార్యక్రమం గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు నంద్యాల పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ గారు తెలుగుదేశం పార్టీ నాయకుల మారనాయుడు కమతం సర్వయ్య ఈశ్వరయ్య దూదేకుల పకీర్ అన్న కార్యకర్తలు పాల్గొన్నారు5రోజు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి అయినది.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని రౌడూరు గ్రామంలో శనివారం నిర్వహించిన "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం"తో పాటు "ఇంటింటికి సంక్షేమం రెండేళ్ల అభివృద్ధి" కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ,మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన నాయకులు, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా అధికారులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని గుడిసె ఆది కృష్ణమ్మ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు కనిపించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్న నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,యల్ యల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్ , టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య, కౌతాళం మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, శివ, బుడదయ, రమేష్, రాజు, ఉసేని, మహమ్మద్ , నాయక్ ,మనూరు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల చేత 'నూతన ప్లాట్‌ఫామ్'... విద్యార్థులకు తప్పిన భోజన కష్టాలు!





**పోలూరు జడ్పీ హైస్కూల్లో రాతి బండల ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించిన ఉన్నతాధికారులు**

**సమాజ సేవలోనూ ముందుంటాం: తిరుపతి అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు**

**నంద్యాల ప్రతినిధి ఆగస్టు 01 (నంది పత్రిక):-** శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని పోలీసులు మరోసారి నిరూపించారు. నంద్యాల మండలం పోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు పడుతున్న ఇబ్బందులను గమనించిన పోలీసు శాఖ, వారికి సౌకర్యవంతమైన రాతి బండల ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ నూతన ప్లాట్‌ఫామ్‌ను తిరుపతి అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డోన్ డీఎస్పీ పి.శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అధికారులే స్వయంగా విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు పోలీసు అధికారుల దిశానిర్దేశం చేశారు. అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ తరపున చిన్న సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యపైనే దృష్టి సారించి, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. డోన్ డీఎస్పీ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ లక్ష్య సాధనకు విద్యార్థులు శ్రమించాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనంలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, దాన్ని చేరుకోవడానికి పట్టుదలతో చదవాలని సూచించారు. పాఠశాల యందు ఉన్న 250 మంది విద్యార్థులు ఒక్కొక్కరికి వాటర్ బాటిల్. రెండు నోట్ బుక్స్ పెన్ను మరియు చాక్లెట్ బాక్స్ ను పోలీస్ అధికారులు అందజేశారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ప్లాట్‌ఫామ్ నిర్మించి ఇచ్చిన తిరుపతి అడిషనల్ ఎస్పీ, డోన్ డిఎస్పీలతో బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు పాటు సహకరించిన పోలీసు బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దేవనాల శ్రీనివాసులు,మధుసూదన రాజు, జిలాని ,గోపి నాయక్ మరియు రామచంద్రుడుతో పాటు ఉపాధ్యాయ మరియు సిబ్బంది విద్యార్థులు మరియు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన : ఎస్ ఎండి జమీల్.

**80 బూత్ లో డోర్ టూ డోర్ లో నిర్వహించిన టిడిపి నాయకులు.**



**నందికొట్కూరు ఆగష్టు 1( నంది పత్రిక)** రెండేళ్ల ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయుడు పాలన అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని విశ్వసాని పెంపొందించాయని ఇంటింటి ప్రచారంలో అవి స్పష్టంగా కనబడుతున్నాయని నంద్యాల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ఎండి జమీల్ అన్నారు. శనివారం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మండ్రా శివానందరెడ్డి , ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు 80 బూతులో వార్డు ఇన్చార్జి పార్టీ నాయకులతో పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ ఎండి జమీల్ రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను కరపత్రాలు అందజేసి వివరిస్తూ ముందుకు సాగారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడు పాలనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రెండోవ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ ముజీబ్, టిడిపి నాయకులు జిఎం రఫీ, శాలు, చాంద్, జావీద్, మహమ్మద్, సమీర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలి షికారి కాలనీలో నవోదయం 2.0 కార్యక్రమం చేపట్టిన అధికారులు.

**నందికొట్కూరు ఆగష్టు 1( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలోని నీలి షికారి కాలనీలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, విద్యాశాఖ, డ్రామా, మెప్మా, వివిధ శాఖల ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండ్ ఎస్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ విక్రయాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించి, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. నాటుసార తయారీని విడనాడి పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అని ప్రోత్సహకార కార్యక్రమాలతో మంచి విద్యను అందించి మంచి ఉన్నతమైన మార్గంలో వారి జీవన కొనసాగించేలా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా అధికారిణి దివ్య,ఎక్సైజ్ ఎస్సై హరిత, ఎంఈఓ రామిరెడ్డి, మెప్మా సీవో అర్చన, వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం



**సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎ. హనుమంతు.**

**కర్నూలులో హోంగార్డ్స్ దర్బార్ నిర్వహించిన... హోంగార్డ్స్ కమాండెంట్.**

**ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి .**

**పదవి వీరమణ పొందిన ముగ్గురు హోంగార్డులను శాలువ, పూల మాలతో సన్మానించిన ... హోంగార్డు కమాండెంట్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్లో హోంగార్డ్స్ దర్బార్ ను సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎ. హనుమంతు నిర్వహించారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ నుంచి అందిన వినతులు, సూచనలు, సమస్యలను ఓర్పుగా విని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి హోంగార్డు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అందరితో మర్యాదగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. హోంగార్డ్స్ మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం యస్ బి వై ), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై ) పథకాల ప్రాముఖ్యతను వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం, అది లేకపోతే ఎదురయ్యే చట్టపరమైన, ఆర్థికపరమైన ఇబ్బందులపై అవగాహన కల్పించారు. నివా బుపా ఇన్సురెన్స్ మరియు ఆక్సిస్ బ్యాంక్ అందిస్తున్న ఆరోగ్య బీమా పథకాల ద్వారా అనుకోని ప్రమాదాలు, దుర్ఘటనల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన హోంగార్డు కె.సి. పాండురంగ , జ్ఞానరత్నమ్మ , సి. కమ్మన్న లను శాలువాల , పూల మాలతో ఘనంగా సత్కరించారు. హోంగార్డ్స్ కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలవుతున్న విధానానికి అనుగుణంగా పదవీ విరమణ పొందుతున్న హోంగార్డులందరికీ సమానంగా రిటైర్మెంట్ బెనిఫిట్లు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హోంగార్డ్స్ కమాండెంట్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఆర్ ఐ పోతల రాజు, సబ్ డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు , హోంగార్డ్స్ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు.



**నందికొట్కూరు ఆగస్టు 1( నంది పత్రిక)** మున్సిపాలిటీ పరిధిలోని ఏబీఎం పాలెం నందు శనివారం సచివాలయం సిబ్బందితో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్ లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ల నగదును అందజేశారు. అనంతరం సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఇచ్చిన ప్రతి హామీని అమల్లో భాగంగా పింఛన్ల పెంపుదల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం విశ్వాసం పెరిగింది అన్నారు. చంద్రన్న పాలనపై ప్రజలు నమ్మకం కనబరిస్తున్నారని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల సంతోషంగా ఉన్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ప్రజా సంక్షేమ కోసం పాటుపడే నాయకుడే సీఎం చంద్రబాబు నాయుడు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడివప్ప, గణేష్ మహేష్, చంద్రశేఖర్, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి ముర్రుపాలే-- శిశువుకు తొలి సహజ టీకా...



**జూపాడుబంగ్లా, ఆగస్టు:1: (నంది పత్రిక)** మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ తల్లిపాలు తల్లిబిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత, భద్రతను పెంచే అమూల్యమైన బంధమని,పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం నవజాత శిశువుకు ఉత్తమమైన జీవిత ప్రారంభమని,శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు తల్లిపాలలో సహజంగానే ఉంటాయన్నారు.తల్లిపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటువ్యాధుల నుండి రక్షిస్తాయని,తల్లిపాలు ఎప్పుడూ పరిశుభ్రంగా, సరైన ఉష్ణోగ్రతలో, కలుషితం కాకుండా సిద్ధంగా ఉంటాయని తెలియజేశారు.డయేరియా, న్యుమోనియా, చెవి ఇన్ఫెక్షన్లు, అలర్జీలు వంటి వ్యాధుల ప్రమాదాన్ని తల్లి పాలు తగ్గిస్తాయి.పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలు శిశువుకు తొలి సహజ టీకా లాంటివన్నారు.తల్లిపాలు తాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ వికాసం మెరుగ్గా ఉంటుందని బాలింతలకు, గర్భిణి మహిళలకు అంగన్వాడి సెంటర్లో వచ్చిన మహిళలకు తెలిపారు.

**అనంతరం టీచర్ మాట్లాడుతూ** మొదటి 6 నెలలు నీరు కూడా ఇవ్వకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం అత్యంత అవసరమని,మెదడు, శరీర ఎదుగుదల, తెలివితేటలు, జ్ఞాపకశక్తి అభివృద్ధికి తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.తల్లిపాలు శిశువులో దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిస్తాయన్నారు.ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ, సంపూర్ణ, ఉచిత పోషకాహారం తల్లిపాలే. అని ఆమె పేర్కొన్నారు.తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, ఊబకాయం మరియు కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త , బాలింతలు, గర్భవతులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి మండల రైతు విభాగం ప్రెసిడెంట్ గా: కైపా రఘునాధ రెడ్డి:




**శిరివెళ్ల :-(నంది పత్రిక)-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం మండల ప్రెసిడెంట్ గా ఆ పార్టీ యువనేత కైప రఘునాథ్ రెడ్డి ని పార్టీ అధిష్టానం నియమించింది. రైతులు కార్మికులు కర్షకులతో. సత్స్ సంబంధాలు కలిగి మంచి పేరు ప్రతిష్టలు కలిగినటువంటి కైప రఘునాథరెడ్డికి రైతు విభాగం నుండి మండల ప్రెసిడెంట్ గా నియమించడం వల్ల పలువురు కైప రఘునాథరెడ్డి అభిమానులు రైతులు కార్మికులు కర్షకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రీజేంద్రరెడ్డి గారికి కైప రఘునాథరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గంగుల సహకారం వల్ల మండల ప్రెసిడెంట్ గా రైతులు వ్యవసాయ అనుబంధ సంస్థల తరపున న్యాయపరమైన డిమాండ్ సాధనకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా రైతు విభాగం మండల ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు ఆయా శ్రమ జీవులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో,,,,,,, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ ,,,,,



**ఎమ్మిగనూరు నంది పత్రిక ఆగస్టు 1** ఎమ్మిగనూరు పట్టణంలోని పలు వార్డుల్లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2,36,351 పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగష్టు,1 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపించను పధకము ఫించన్లు పంపిణీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శనివారం ఉదయం 6:30 ని. ల నుండి పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ నెలలో 2,54,579 మంది ఫించన్ దారులకు ఫించన్ పంపిణీ చేయవలసి ఉండగా శనివారం ఉదయం 6:30 గంటల నుండి సాయంత్రం 7 గంటల సమయానికి 2,36,351 ఫించన్లు పంపిణీ చేయడం ద్వారా 92.84 శాతం ఫించన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. 605 సచివాలయాల పరిధి లోని 4954 మంది సిబ్బంది ప్రతి ఇంటి కి వెళ్ళి అవ్వా, తాత లకు ఫించన్ చెల్లించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చారు. ఈ రోజు పంపిణీ చేయగా మిగిలిన లబ్ది దారులకు మరియు వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర ప్రాంతాలలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న లబ్దిదారులకు మానవతా దృక్పదము తో ఫించన్ లు అందించుటకు అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే ఫించన్ పొందని అందరి లబ్దిదారులకు సిబ్బంది స్వయంగా ఫోన్ చేసి ఈనెల 3వ తేదీ . సాయంత్రం లోగా 100 శాతం పంపిణీ పూర్తి చేయవలసినదిగా డిఆర్డిఏ పీడీ ని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



**ఎమ్మిగనూరు నంది పత్రిక ఆగస్టు 1** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని 7, 8, 9 వార్డుల నుంచి 500 మంది వైసీపీ కార్యకర్తలు, కీలక నేతలు ఆ పార్టీలో జరుగుతున్న అరాచకాలు, కుట్ర రాజకీయాలు, ప్రజావ్యతిరేక విధానాల పట్ల విసుగు చెంది ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై,నా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.వారికి నా చేతులతో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది ఈ సంధర్భంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ,ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చాను. ఈ కార్యక్రమంలో కదిరి కోట అనిల్, నాని ,కుమార్, మద్రి రంగన్న, టైటాన్స్ సీమోన్, మహిళలు పాల్గొన్నారు



## ఆగస్టు 1 జిల్లాలో 2 లక్షల16 వేల మందికి పెన్షన్ పంపిణీ చేశారు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** జిల్లాలో వృద్ధులకు వితంతువులకు, విభిన్న ప్రతిభా వంతులకు ఇంటింటి కి వెళ్లి పెన్షన్లు మర్యాద పూర్వకం గాఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నా మని జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అన్నారు. శనివారం పాలకోడేరు మండలం విస్సా కోడేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ వృద్ధులకు,విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో వృద్ధ లకు వితంతువు లకు విభిన్న ప్రతిభా వంతులకు గౌరవ ప్రదంగా పెన్షన్లు పంపిణీ చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామ న్నారు. ఆగస్టు1వ తేదీన జిల్లాలో 2,లక్షల16 వేల మందికి పెన్షన్లు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నా మని చెప్పారు. జిల్లాలో పెన్షన్ పంపిణీ ప్రక్రియ ఇప్పటి వరకు 76% పూర్తయిందని96 కోట్ల రూపాయల మేర పెన్షన్లు అధికారులువేగవంతంగా పంపిణీ చేశారని కలెక్టర్ చెప్పారు. విస్సా కోడేరు గ్రామంలో పెన్షన్ పొందుతున్న లబ్ధి దారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థి తులను కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అంది స్తున్న పెన్షన్లతో చాలాఆనందంగా ఉందని లబ్ధిదారు లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభి వృద్ధిశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, విస్సాకోడేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## క్షమాపణలు కాదు...కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీనిబిజీస ఓజీనిబిజీస ÷ఔసనీబిBబబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది.

## సంగమేశ్వరుడిని చుట్టేసిన కృష్ణమ్మ

-జలాధివాసంలోకి సంగమేశ్వరాలయం

-చివరిసారిగా వేపధారు శివలింగానికి ప్రత్యేక పూజలు

-కృష్ణాజలాలకు జలహారతి ఇచ్చిన ఆలయ పురోహితుడు





**కొత్తపల్లి - నంది పత్రిక:** కృష్ణా పరివారహ ఎగువ ప్రాంతాలలో అధిక వర్షాలు కురియడంతో కృష్ణానదికి వరద ప్రవాహం ఎక్కువైంది. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ఎక్కుకావడంతో శనివారం నాటికి శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ఎగువ నుంచి 1,80,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో జలాశయ నీటిమట్టం 842 అడుగులకు చేరుకుంది. దీంతో మండలంలోని ప్రాచీన సంగమేశ్వరాలయాన్ని కృష్ణమ్మ చుట్టేసింది. ఆలయం చుట్టూ శ్రీశైలం వెనుకజలాలు చేరాయి. ప్రాచీన సంగమేశ్వరాలయం గర్భాలయంలోకి వరద నీరు వచ్చి చేరింది. ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ దంపతులు చివరిసారిగా వేపధారు శివలింగానికి విశేపూజలు, మంగళహారతీ వంటి పూజాక్రతువులు చేశారు. సాయంకాలం సమయంలో పురోహితుల దంపతులు కృష్ణాజలాలకు జల హారతి ఇచ్చి చీరే.సారే సమర్పించారు. ఆలయంలోకి నీరు చేరుతుండడంతో సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు నీటిలోనే స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ప్రాచీన సంగమేశ్వరాలయం జలాధివాసంలోకి చేరుకుంది. మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ఆలయం జలాధివాసంలోకి వెలుతుంది.

## వ్యర్థాల సేకరణలో ఆదర్శ పాఠశాల స్కౌట్స్ ఆదర్శం



**నంద్యాల ప్రతినిధి ఆగస్టు 01 (నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, గోస్పాడులో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఐటీసీ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఇంటర్-స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాఠశాల స్కౌట్స్ విద్యార్థులు చురుకుగా పాల్గొని సుమారు రెండు టన్నుల పాత పుస్తకాలు, న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లను సేకరించి రీసైక్లింగ్ కోసం ఐటీసీ ప్రతినిధులకు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా హుసేన్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రెండు టన్నుల రీసైక్లింగ్ వ్యర్థాలను సేకరించడం అభినందనీయమన్నారు. స్కౌట్ మాస్టర్ డా. నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వ్యర్థాలను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సహజ వనరులను సంరక్షించవచ్చన్నారు. గైడ్ కెప్టెన్ సుజాత మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యర్థాల సేకరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తనయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సమేతంగా హాజరైన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



**పోరుమామిళ్ల, ఆగస్టు 01 (నంది పత్రిక )** కడప నగరంలోని ఐ.ఎం.ఐ. ఫంక్షన్ హాల్‌లో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి తమ్ముడు, డి.ఈ.ఈ. (టీడీటీ) రిటైర్డ్ అధికారి పోతిరెడ్డి రాధాకృష్ణారెడ్డి మనవరాలు/మనవడు చిరంజీవి తనయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి: అవాజ్ కమిటీ.

**ట్రాఫిక్ సమస్యపై సిఐ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన ఆవాజ్ కమిటీ నాయకులు**

**భారీ వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించాలని సీఐ సిబ్బందికి ఆదేశం.**

**నందికొట్కూరు ఆగష్టు 1( నంది పత్రిక)** పట్టణంలో రోజురోజుకు జనాభా పెరిగిపోతున్నందున ట్రాఫిక్ సమస్య వస్తుందని, అధికారుల స్పందించి ట్రాఫిక్ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ఆవాజ్ తాలూకా అధ్యక్షులు సలాం ఖాన్ ఆవాజ్ రాష్ట్రకమిటి సభ్యులు అబ్దుల్ రహిమాన్ లు కోరారు. శనివారం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యపై అర్బన్ సీఐ అశోక్ కుమార్ కు అవాజ్ కమిటీ వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని ప్రతి కూడలిలో ట్రాఫిక్ సమస్య ఉందని ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రతి కూడలిలో ఒక కానిస్టేబులును కేటాయించాలని అలాగే సోమవారం సంత ఉంటుంది కాబట్టి పాతబస్టాండులో భారీ వాహనాల కారణంగా సంతకు వచ్చే ప్రజలు అనేక కష్టాలు ఎదురుకొంటున్నారని సిఐటి సీఐ కి వారు వివరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్యలు దృష్టిలో పెట్టుకొని పగిడ్యాల రోడ్డునుండి పట్టణంలోకి వచ్చే భారీ వాహనాలను నీళ్ల ట్యాంకి నుండీ బైపాస్ మీదుగా మళ్లించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం సిఐ అశోక్ కుమార్ సమస్యపై స్పందించి వెంటనే తమ సిబ్బందికి సోమవారం నుండీ భారీ వాహనాలను బైపాసు మీదుగా మళ్లించాలని ఆదేశాలు ఇచ్చారు.ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించిన సీఐ కి ఆవాజ్ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు అబ్దుల్లా, ఆదం, ఆయిల్ షఫీ, షేక్షా, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గోదావరి వరదకు గురయ్యే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** జిల్లాలో గోదావరి వరదకు గురయ్యే ప్రాంతాల్లో అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గోదావరినది వరద ముంపుకుగురయ్యే ప్రాంతాల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నరసాపురం డివిజన్ సంబంధించి నరసాపురం, ఆచంట,పెనుగొండ, యలమంచి మండలాలు గోదావరి నది వరదకు ముంపు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. నరసాపురం ఆచంట పెనుగొండ ఎలమంచి మండల కార్యాలయంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయవల సిందిగా అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే తుఫాను సహాయ చర్యల కోసం కలెక్టరేట్ లో తుఫాన్ కంట్రోల్ రూమ్ -08816 299181 ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. గోదావరి ధవలేశ్వ రం బ్యారేజ్ వద్ద ఈరోజు రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయుచున్న నేపథ్యంలో అధికా రులు మరింత అప్రమత్తంగా ఉండా లని కలెక్టర్ చెప్పారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించడానికి సిద్ధంగా ఉండాలని అధికారు లకు చెప్పారు. వరద ముంపుకు గురయ్యే మండలాలలోని బాలింతలు, గర్భిణీ స్త్రీలను ప్రత్యేక శిబిరాలకు తర లించాలని ఆమె చెప్పారు. నీటి ప్రవాహం ఉన్నచోట ప్రజలుదిగికుండా సురక్షితంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని అధికా రులకు చెప్పారు. వరద ముంపుకు గురయ్యే మండలా ల్లో ప్రజలకు అవసర మైన త్రాగు నీరు, ఆహారం అందించ డానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆమె చెప్పారు. వరదకు ముంపు గురయ్యే మండలా ల్లో దెబ్బతిన్న ఆర్&బి రోడ్లను మరమ్మతులుచేపట్టడానికి ఇసుక బస్తాల ను సిద్ధంగాఉంచు కోవాలనిఆర్ &బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముంపు గురైన గ్రామాలలో వెంటనే పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాలువగట్లు బలహీ నంగా ఉన్నచోట ప్రాంతాల్లో తెగిపో కుండా అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె.అర్.కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలి








## ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 1, నంది పత్రిక** జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 17 వరకు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఐసీడీఎస్ అధికారులు, సీడీపీవోలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామ, మండల, ప్రాజెక్టు స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం, మొదటి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సమావేశాలు, గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భధారణ సమయంలో పౌష్టికాహారం, సానుకూల ఆలోచనలు ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి దోహదపడతాయని పేర్కొన్నారు. 'నవ చేతన' అప్లికేషన్ ద్వారా 06 సంవత్సరాల పిల్లలకు నూరు శాతం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద అర్హులైన గర్భిణీలందరినీ నమోదు చేయాలని ఆదేశించారు. పథకం ద్వారా అందించే ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించి, నమోదు కోసం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో 36 సంవత్సరాల పిల్లల హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో జననాల రేటు తగ్గుతున్న నేపథ్యంలో యువ దంపతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. బాల్య వివాహాల నివారణతో పాటు టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే దుష్పరిణామాలపై కూడా విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ పి.విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ పి.చంద్రశేఖర్, జిల్లాలోని సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి.



## కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలి. డిఆర్ఓ పెంచల ప్రభాకర్

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 1 నంది పత్రిక** ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ పెంచల ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్పూర్తి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు వేదికను తగిన విధంగా అలంకరించి సిద్ధం చేయాలన్నారు. సీటింగ్ ఏర్పాట్లు, విఐపిలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని , శానిటేషన్, త్రాగునీటి సరఫరా, తదితర ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు వినూత్న తరహాలో అందరిని ఆకర్షించేలా నిర్వహించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు సరఫరాను పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ కు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా జరిగేలా చూడాలని డిఎస్పి కి సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అయా శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు, ఉద్యోగులకు,విద్యార్థిని విద్యార్థులకు,సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేయాలని



పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లులో ఎటువంటి లోటు పాట్లుకు తావులేని విధంగా దగ్గర ఉండి పర్యవేక్షించాలని భీమవరం రెవిన్యూ డివిజనల్ అధికారి,తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ ను డిఆర్ఓ పి ప్రభాకర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిపిఓ కె. శివ పార్వతి,డీఈవో ఈ.నారాయణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ అధికారి జిపిచ్చయ్య, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖలు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 1, నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ భీమవరం మండలం చిన అమిరంలోని వృద్ధాశ్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందించి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉన్న సౌకర్యాలు ,నిర్వాహకులు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఎటువంటి అసౌకర్యం లేదని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట ఎంపీడీవో ఎం ఎన్ గంగాధర్ రావు, వృద్ధాశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ రాజు వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**ముంపు గ్రామాల ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలి**

**ముంపు గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర విపత్తు నివారణ దళాలు**

**పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి**

**పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్యం ఉండాలి, దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

**వరద పరిస్థితిపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగష్టు, 1 నంది పత్రిక** జిల్లాలో వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వరద పరిస్థితి, పునరావాస చర్యలపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి లతో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గోదావరి వరదలు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 28 గ్రామాలలోని 8492 ప్రజలపై ప్రభావం చూపాయన్నారు. ముంపు గ్రామాలలోని ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలలోని ప్రజలను వరద పునరావాస కేంద్రాలకు తరలించి భోజన, వసతి సదుపాయాలు కాళోంచాలన్నారు. కుక్కునూరు మండలంలో ఒకటి, వేలేరుపాడు మండలంలో ఒక వరద పునరావాస కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యులతో కూడిన బృందాన్ని వేలేరుపాడు మండలానికి, రాష్ట్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యులతో కూడిన బృందాన్ని కుక్కునూరు కు పంపి ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు మండలాలకు సంబంధించి 15 బోట్లు, 2 లాంచీలు, గజ ఈతగాళ్లని సహాయక కార్యక్రమాలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. . పునరావాస కేంద్రాలకు 44 కుటుంబాలను తరలించడం జరిగిందని, వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, పరిసరాలలో పూర్తి పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చూడాలని, రక్షిత త్రాగునీరు అందించాలన్నారు. దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు, ముంపు గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని, గర్భిణీలను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తలరించాలన్నారు. వయోవృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. వైద్య కేంద్రాలలో మలేరియా, టైఫాయిడ్, డయేరియా, పాము కాటు నివారణ మందులను సిద్ధం ఉంచాలన్నారు. వరద ముంపు తొలగే వరకు అధికారులు వరద సహాయక విధులలో సక్రమంగా నిర్వహించాలన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. శోభ, తహసీల్దార్ ఎన్ . శ్రీనివాస్, ప్రభృతులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాలు ప్రజలు సహకరించి కుటుంబ సభ్యులతో సహా పునరావాస కేంద్రాలకు తరలిరావాలి.

**పునరావాస కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పించాము.**

**జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ...**



**ఏలూరు/ వేలేరుపాడు బ్యూరో చీఫ్ కుక్కునూరు, ఆగష్టు1 నంది పత్రిక** వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము, కుక్కునూరు మండలం వింజరం, కౌండిన్యముక్తి, తదితర వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలన, వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు ఏర్పాట్లను శనివారం జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ వరద పరిస్థితులు దృష్ట్యా వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తమ ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలిరావాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో బాధితులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, వైద్యసేవలు, విద్యుత్తు, పారిశుద్ధ్య సదుపాయాలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. వరద నీరు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాద పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు సూచనలను, సలహాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని, ప్రజలు భద్రతే ప్రధాన లక్ష్యమని అన్నారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, వైద్య, విద్యుత్తు, విపత్తు నిర్వహణ తదితర శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోను సంబంధిత అధికారులకు లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలు ప్రజలంతా సహకరించి, తమకుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా జాయింటు విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట ఆర్డీవో యం.వి.రమణ, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె. మల్లికార్జునరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి యన్. జితేంద్రబాబు, వివిధ శాఖలు అధికారులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



# జిల్లాలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు




## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు1 నంది పత్రిక** పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లాలోని అన్ని విద్యార్థి వసతి గృహాలు మరియు పాఠశాలలకు సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లాస్థాయి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం- పీఎం పోషణ్ స్టీరింగ్ కం మానిటరింగ్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కమిటీలు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పథకంపై సమగ్రంగా అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం నాణ్యతకు సంబంధించి జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రతి పాఠశాల నుండి నమూనాలను సేకరించి విశ్లేషించాలని అన్నారు. మండల స్థాయి నిల్వ కేంద్రాలు ద్వారా ప్రతి శుక్రవారం పాఠశాలలకు బియ్యాన్ని చేరవేయాలన్నారు. అయితే, కొన్ని పాఠశాలల్లో బియ్యం నిల్వ ఉంచే గదుల గోడల నుండి తేమ చేరడం వల్ల బియ్యం నాణ్యత దెబ్బతినే అవకాశం ఉన్నట్లు గుర్తించారని, సివిల్ సప్లైస్ మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు సంయుక్తంగా మండల స్థాయి నిల్వ కేంద్రాలు సిబ్బంది ద్వారా ప్రతి స్కూల్ మరియు హాస్టల్‌కు వెళ్లే బియ్యం నాణ్యతను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పాఠశాల నిల్వ గదుల గోడల తేమ సమస్యను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, తడి తగలకుండా పొడిగా ఉండే ప్రదేశాల్లోనే బియ్యం బస్తాలను భద్రపరచాలని ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పురుగులు పట్టినట్లు నిర్ధారణ అయిన పాత బియ్యం బస్తాలను మధ్యాహ్న భోజనానికి ఉపయోగించకుండా తక్షణమే నిలిపివేసి, ఆ నిల్వలను వెనక్కి పంపి, వాటి స్థానంలో సరికొత్త నాణ్యమైన బియ్యం బస్తాలను సరఫరా చేయాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై పాత, కొత్త బియ్యం నిల్వలను ఒకే చోట కలిపి ఉంచకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రవాణా సదుపాయం లేని పాఠశాలలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బియ్యాన్ని చేరవేసే బాధ్యతను స్థానిక విద్యాశాఖ అధికారులకు అప్పగించారు. రాత్రి వేళల్లో సైతం అత్యవసరంగా బియ్యాన్ని సరఫరా చేసేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మధ్యాహ్న భోజన పథకాన్ని నిరంతరాయంగా, అత్యంత నాణ్యతతో నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రవాణా ఆలస్యాన్ని నివారించడానికి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు మూసివేయడానికి ముందే తదుపరి నెలకు సరిపడా సన్న బియ్యం నిల్వలను చేరవేయాలని అధికారులను ఆదేశించారు. క్లిష్టమైన ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు సమీపంలో ఉన్న ఇతర పాఠశాలల స్టాక్ పాయింట్ల ద్వారా సరుకును ముందే సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సన్న బియ్యం నాణ్యత, సరఫరా విధానం మరియు గోదాముల్లో నిల్వ ఉంచే పద్ధతులపై జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారులు తహసిల్దార్ విద్యాశాఖ అధికారులతో కలిసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆమె అన్నారు. అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా, పాఠశాలల్లో చదువుతున్న 5 నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థినులకు రక్తహీనత ఉందో లేదో గుర్తించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో 'ఐఎఫ్ఎస్' ల్యాబ్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి, రక్తపరీక్షల్లో ఎవరికైనా హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నట్లు తేలితే వారికి తగిన వైద్యం అందించాలని ఆమె అన్నారు. ప్రతి గురువారం వైద్య ఆరోగ్య శాఖ కార్యకర్తలు ల ద్వారా పాఠశాలల్లోనే ఈ ల్యాబ్ పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసి, రక్తహీనతతో బాధపడుతున్నట్లు తేలిన ప్రతి విద్యార్థికి ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయడంతో పాటు, వారికి పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పెంచడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా విద్యాశాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. కొన్ని పాఠశాలల్లో ఐఎఫ్ఎస్ ల్యాబ్ కిట్లు మరియు మాత్రల సరఫరా పూర్తి స్థాయిలో అందుబాటులో లేదని, అక్కడక్కడా కొంత కొరత ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చిందని దీనిపై వివరణ డిఎంహెచ్వో ని అడిగారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఎమ్ రవి బాబు ల్యాబ్ కిట్లు మరియు ఐఎఫ్ఎస్ మాత్రల కొరత ఎక్కడా లేకుండా తగినన్ని నిల్వలను సిద్ధం చేశామని. జిల్లాలోని అన్ని పాఠశాలలకు, వసతి గృహాలకు అవసరమైన స్టాక్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ద్వారా తక్షణమే పంపిణీ చేశామని కలెక్టర్కు వివరించారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య మరియు శారీరక ఎదుగుదల వివరాలను హెచ్‌పిసి కార్డ్ నందు ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు చేపట్టి, విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి ఆరోగ్య స్థితిగతులను కూడా ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారు. పాఠశాలల్లో గుడ్ల బరువును తూకం వేసి నిరూపించడం చేయాలని, వాటి నిల్వ ఉండిపోకుండా ఉండేందుకు, పాఠశాలలకు 3 నుండి 4 రోజుల ముందే గుడ్లను పంపిణీ చేయవద్దని సరఫరాదారులను ఆదేశించారు. నాణ్యత లేని లేదా చిన్న పరిమాణంలో ఉన్న గుడ్లను గుర్తించిన వెంటనే, వాటి స్థానంలో వెనువెంటనే వేరే నాణ్యమైన గుడ్లను సరఫరా చేసేలా చర్యలు




తీసుకున్నారు.జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, గుడ్ల వినియోగాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తు, నిబంధనల ప్రకారం వారాల వారీగా గుడ్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిక్కీల సరఫరాదారులు ప్రతి నెలలో ఒకేసారి కాకుండా, ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలలకు పంపిణీ చేయాలని అన్నారు. చిక్కీల కాలపరిమితి 60 రోజులు మాత్రమే ఉంటుందని, అందువల్ల నిల్వ ఉండిపోకుండా ఉండేందుకు నెలలో రెండు విడతలుగా సరఫరా చేయాలని ఆదేశించారు. సక్రమంగా సరఫరా చేయని పక్షంలో సరఫరాదారుకు నోటీసులు జారీ చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా న్యూట్రీ గార్డెన్స్ నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో సేకరించిన చెత్తతో కంపోస్టులు సిద్ధం చేసి సహజ సిద్ధమైన ప్రకృతి వ్యవసాయాన్ని పిల్లలతో చేయించాలని ఆమె అన్నారు. ములగాకులో చాలా చక్కని పోషకాలు ఉన్నాయని, ప్రతి పాఠశాలలో న్యూట్రి గార్డెన్ లో కచ్చితంగా ములగ చెట్టు ఉండేలా చూడాలని, అలాగే విద్యార్థికి ప్రతిరోజు కూరలో మునగాకు వేసి వండే విధంగా చూడాలని ఆమె అన్నారు. రాగి జావా లో మంచి పోషక విలువలు ఉన్నాయని అవి రక్తహీనతను తగ్గిస్తుందని కాబట్టి పిల్లలు కచ్చితంగా రాగిజావను తీసుకునేలా పాఠశాల ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆమె అన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో ప్రభుత్వం వారు ఫోర్టిఫైడ్ రైస్ వినియోగిస్తున్నారని, ఫోర్టిఫైడ్ రైస్ తయారీలో ఐరన్ , ఫోలిక్ యాసిడ్ మరియు విటమిన్ బి-12 వంటి పోషకాలను కలుపుతారు. ఇవన్నీ నీటిలో త్వరగా కరిగే స్వభావం కలిగి ఉంటాయని, అన్నం ఉడికిన తర్వాత గంజిని పారబోస్తే, బియ్యం పైన ఉండే ఈ పోషక పొరలన్నీ పూర్తిగా గంజి నీటిలోకి చేరి బయటకు వెళ్ళిపోతాయి. కాబట్టి గంజి వాచకుండా అన్నం వండాలి అని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుగా ఉండాలని. మరుగుదొడ్లను ప్రతిరోజూ కనీసం నాలుగు సార్లు ఖచ్చితంగా శుభ్రం చేయించాలి ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ బి పెంచల్ ప్రభాకర్, ఏడి స్కీమ్స్ శ్యాంసుందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్ సరోజ, సోషల్ వెల్ఫేర్ అధికారి ఎన్ వి అరుణకుమారి, మండల ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 1 నంది పత్రిక**నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారుఆళ్లగడ్డ పట్టణంలోని 155వ బూత్ లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన రెండు సంవత్సరాల అభివృద్ధి పాలనపై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేపట్టారు.శనివారంనాడు ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్, ఎంపీడీవో నూర్జహాన్ బేగం ,మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష , శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి నాగాంజనేయులు ,బాలి ఈశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం !

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమీలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ది కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్దిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్వాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే!మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి.

# సంక్షేమం అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం మాదే







## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 1 నంది పత్రిక** సంక్షేమం అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం మాదేనని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం నాడుఆళ్లగడ్డ పట్టణంలోని స్వామిల్ వీధి నందు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆగస్టు 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, అధికారులు కలిసి ఉదయం నుంచే ప్రారంభించారు. యాప్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు అందించేందుకు క్షేత్రస్థాయికి వచ్చాం అన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , గత ప్రభుత్వ హయాంలో పెన్షన్లు ఐదో, ఆరో తేదీలకు ఆలస్యంగా అందడం, ఉద్యోగులకు కూడా జీతాలు సమయానికి అందకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు అందించే సంప్రదాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. ఒకవేళ ఒకటో తేదీ సెలవు రోజున వచ్చినా ముందుగానే పెన్షన్లు అందిస్తూ, ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా అమలు చేస్తోంది. అలాగే ఉద్యోగులకు కూడా జీతాలు సమయానికి చెల్లించడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు

దేశంలోనే అత్యధికంగా రూ.4, వేల సామాజిక భద్రతా పెన్షన్‌ను సమయానికి అందించడం, ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజాప్రతినిధులు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత. ఎన్నికల సమయంలో పెన్షన్‌ను పెంచుతామని చెప్పినప్పుడు చాలా మంది అది సాధ్యం కాదని విమర్శించారు. కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈ ప్రభుత్వం చేతల్లో చూపించిందన్నారుప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం ఇది. ప్రతిపక్షం విమర్శలు చేసినా ప్రజలకు జరుగుతున్న మేలు స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారు.చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ఎవరు తప్పు చేసినా జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలనే విధానాన్ని అమలు చేస్తోంది. ఇదే మంచి పరిపాలనకు నిదర్శనం.అలాగే బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతున్నాయి. పరిశ్రమలను తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాల్లో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రజలకు లబ్ధి చేకూర్చే ప్రతి కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. అందువల్ల ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి ఆదరించాలని, ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ ఎంపీడీవో నూర్జహాన్ బేగం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష నాగాంజనేయులు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు,



## ఎర్రబస్సు కాదు..ఎయిర్ బస్సులు వాలుతాయ్

ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ... యువతకు ఉద్యోగావకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ సింహద్వారమని చెప్పుకొచ్చారు. ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం మారనుందని తెలిపారు. ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సు తిరిగే ప్రాంతమైంది' అని తెలిపారు. ఉత్తరాంధ్రలో ప్రతి ఇంటి పండుగ ఇది అని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోందని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధాని మోదీది అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మోదీ. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విజన్ 2047, ప్రధాని మోదీ సారథ్యంలో వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం అని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెక్కలిచ్చారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి నడిచిన ప్రాంతం.. ఉత్తరాంధ్ర. ఈ విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం కాబోతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com